నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 3-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 27 పేజీలు:6 వెల: రూ.1/-

బెంగళూరు కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తుంది: కవిత

హైదరాబాద్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేస్తున్న హస్తం పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుగా మారిన కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డారు.అప్పుడు ఢిల్లీ.. ఇప్పుడు ఢిల్లీ.. కానీ ఇప్పుడు వయా బెంగళూరు అంటూ కవిత తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బెంగళూరు కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తుందని పేర్కొంటూ డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి కలిసి ఉన్న ఫోటోను కవిత షేర్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టడం అని ధ్వజమెత్తారు. ఢిల్లీ, గల్లీలలో మోకరిల్లడం కాంగ్రెస్ పార్టీ నైజం అంటూ ఆమె నిప్పులు చెరిగారు.

మంకాల్ లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మంకాల్ లో శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం, మలక్ పేట్, యాఖుత్ పుర, చార్మినార్, చాంద్రాయణగుట్ట సంబంధించి లాటరీ ద్వారా కేటాయించిన 2,230 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు.ఇటీవల లక్కీ డ్రాలో రెండు పడకల గదులు దక్కించుకున్న లబ్ధిదారులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇళ్ల మంజూరు పత్రాలు అందించి,గృహ ప్రవేశాలు చేయించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలి, ఆత్మ గౌరవంతో గొప్పగా జీవించాలనే గౌరవ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించినట్టు రాష్ట్ర విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ఐసీ సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన ర్యాండమైజేషన్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆన్ లైన్ డ్రా నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గ పరిధిలో 500 మంది చొప్పున 2 వేల మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కేటాయింపులో ఎవరి జోక్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని, పేదవారు ఆత్మ గౌరవంతో బ్రతకాలనే ఉద్దేశ్యంతో ఇళ్ళు కట్టించడం జరిగిందని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారికీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, బొగ్గారపు దయానంద్, ఎగ్గే మల్లేశం, మలక్ పేట్ శాసన సభ్యులు బలాల, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రతిమా సింగ్, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రాల్లో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా?

- రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

సంగారెడ్డి సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : రాష్ట్రంలోని కొంత మంది నాయకులు డబుల్ ఇంజిన్ అని మాట్లాడుతున్నారు.. అసలు డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రాల్లో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా? అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. కొల్లూరులో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.కొన్ని రాజకీయ పార్టీల జీవితమంతా ధర్నాలే అని ప్రతిపక్షాలను ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు. పేద ప్రజలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కానీ బీఆర్ఎస్ సర్కార్ మాత్రం పేదలను గుండెల్లో పెట్టి చూసుకుంటుందన్నారు. ఇవాళ ప్రతిపక్షాలు అనేక రకాల మాటలు చెప్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నాయి. మీరు ఆలోచించండి.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి కార్యక్రమం తెచ్చింది కేసీఆర్ కాదా..? కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. బస్తీ దవఖానాల్లో పేద రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నాం. ఉచితంగా మంచినీళ్లు అందిస్తున్నాం. గత ప్రభుత్వాల హయాంలో నల్లా బిల్లు కట్టకపోతే తెల్లారేసరికి కనెక్షన్ కట్ చేసేవారు. కేసీఆర్ హయాంలో మంచినీళ్లు అందించాం. ధర్నాలు లేనే లేవు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీజేపీ నేతలు మాటలు చెప్పారు.. కానీ చేసి చూపించలేదు అని మంత్రి మండిపడ్డారు. ఇవాళ పనిచేసే వారెవరో, మాటలు చెప్పే వారెవరో దయచేసి ఆలోచించాలి. కొందరు డబుల్ ఇంజిన్ అని మాట్లాడుతున్నారు. డబుల్ ఇంజిన్ గవర్నమెంట్లలో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టారా? కలలోనైనా ఊహించారా? డబుల్ ఇంజిన్‌లు అన్ని ట్రబులే తప్పా అక్కడ డబుల్ బెడ్రూం ఇండ్లు లేవు. ఈ దేశంలో డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ, మన ముఖ్యమంత్రి కేసీఆర్. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా, రూ. 70 లక్షల విలువ చేసే ఇండ్లను మీ చేతుల్లో పెడుతున్నాం. దయచేసి ఈ ఇండ్లను అమ్ముకోవద్దు. ఈ ఇండ్లలో పది కాలాల పాటు ఆత్మగౌరవంతో ఉండాలి. మీరందరూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్‌ను దీవించాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు అనేక రాజకీయ పార్టీల నాయకులు వస్తారు.. అందమైన నినాదాలు ఇస్తుంటారు. మనకు కావాల్సింది నినాదాలు కాదు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం కావాలి. ప్రజల కలలను నిజం చేసే నాయకుడు కేసీఆర్ మాత్రమే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

చరిత్ర సృష్టించిన ఇస్రో.. విజయవంతంగా కక్ష్యలోకి ఆదిత్య ఎల్1



శ్రీహరికోట, సెప్టెంబర్ 2: ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1(ంటతిబిఎజీ ఒ1) స్పేస్‌క్రాఫ్ట్ నిర్దేశిత కక్ష్యలోకి చేరుకున్నది. విజయవంతంగా పీఎస్ఎల్వీ సీ57 నుంచి ఆదిత్య వేరుపడింది. దీంతో మిషన్ సక్సెస్ అయినట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ తన జర్నీ మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. సుమారు 1.04 నిమిషాల తర్వాత రాకెట్ నుంచి వేరుపడిన ఆదిత్య ఎల్1 కక్ష్యలోకి చేరింది. ఉదయం 11.50 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. నిర్దేశిత కక్ష్యలోకి ఆదిత్య ప్రవేశించినట్లు ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పేర్కొన్నది. ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్యుడి సౌరయానం

విజయవంతంగా కక్ష్యలోకి ఆదిత్య ఎల్1.. హర్షం వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 2:భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శనివారం 'ఆదిత్య ఎల్1' ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో అంతరిక్ష పరిశోధనా రంగంలో మరో కీలక మైలురాయిని దాటింది అని సీఎం పేర్కొన్నారు.

అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రపంచానికి ఆదర్శంగా దేశ శాస్త్రవేత్తలు సాధిస్తున్న ప్రగతి, ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1(ంటతిబిఎజీ ఒ1) స్పేస్‌క్రాఫ్ట్ నిర్దేశిత కక్ష్యలోకి చేరుకున్నది. విజయవంతంగా పీఎస్ఎల్వీ సీ57 నుంచి ఆదిత్య వేరుపడింది. దీంతో మిషన్ సక్సెస్ అయినట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ తన జర్నీ మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. సుమారు 1.04 నిమిషాల తర్వాత రాకెట్ నుంచి వేరుపడిన ఆదిత్య ఎల్1 కక్ష్యలోకి చేరింది. ఉదయం 11.50 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. నిర్దేశిత కక్ష్యలోకి ఆదిత్య ప్రవేశించినట్లు ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పేర్కొన్నది. ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్యుడి సౌరయానం మొదలైనట్లు వెల్లడించింది.

సమీపిస్తున్న లూనార్ నైట్..

-ల్యాండర్, రోవర్ 'స్లీప్ మోడ్'కు సిద్ధమైన ఇస్రో

బెంగళూరు సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: చంద్రయాన్-3 దిగిన చంద్రుడి దక్షిణ ధృవంపై లూనార్ నైట్ ప్రారంభం కానున్నది. భూ కాలమానం ప్రకారం ఇది 14 రోజులు కొనసాగుతుంది. ఈ సమయంలో చంద్రుడి దక్షిణ ధృవం వద్ద ఉష్ణోగ్రతలు మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటాయి. అలాగే లూనార్ నైట్ సమయంలో అక్కడ సూర్య కాంతి ఉండదు. దీంతో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ పని చేసేందుకు విద్యుత్ ఉత్పత్తి చేసే సోలార్ ప్యానల్స్ పని చేయవు. ఈ నేపథ్యంలో ల్యాండర్, రోవర్‌ను స్లీప్ మోడ్‌లో ఉంచేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సిద్ధమవుతున్నది. కాగా, శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి సన్ మిషన్ ఆదిత్య ఎల్1ను ఇస్రో శనివారం విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా మూన్ మిషన్ చంద్రయాన్ -3 గురించి కూడా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ మాట్లాడారు. ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్ ఇప్పటికీ పని చేస్తున్నాయని తెలిపారు. అయితే చంద్రుని రాత్రిని తట్టుకునేందుకు ఈ రెండింటినీ స్లీప్ మోడ్‌లో ఉంచే ప్రక్రియను ఒకటి రెండు రోజుల్లో ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే రోవర్ ఇప్పటి వరకు చంద్రుడి ఉపరితలంపై సుమారు 100 మీటర్ల దూరం ప్రయాణించిందని వెల్లడించారు.మరోవైపు చంద్రుడి దక్షిణ ధృవంపై ప్రజ్ఞాన్ రోవర్ ప్రయాణించిన మార్గం చిత్రాన్ని ఇస్రో షేర్ చేసింది.

ప్రియుడి కోసం..వోడ్కా తాగించి.. చేతులు కట్టేసి..

- అక్కను దారుణంగా హత్య చేసిన చెల్లెలు

-70 తులాల బంగారం, రూ. లక్షా 20 వేలతో పరార్..

జగిత్యాల సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దీప్తి హత్య కేసు మిస్టరీ వీడింది. ప్రియుడి సహకారంతో చెల్లినే అక్కను చంపినట్లు పోలీసుల విచారణలో తేలింది. ప్రేమ పెళ్లికి తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో.. ప్రియుడితో పారిపోయి వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న చెల్లి.. అక్కను చంపి, బంగారం, నగదుతో ఉడాయించింది. ఆర్మూర్ ? బాల్కొండ రూట్‌లో నిందితులు కారులో వెళ్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఆ మార్గంలోని జైవీర్ తేజ దాబా వద్ద నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.దీప్తి హత్య కేసు వివరాలను జగిత్యాల ఎస్పీ భాస్కర్ మీడియాకు వెల్లడించారు. కోరుట్లకు చెందిన బంక చందన 2019లో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు కాలేజీలో బీటెక్ జాయిన్ అయింది. ఉమర్ షేక్ సుల్తాన్(25) అనే యువకుడు చందనకు వన్ ఇయర్ సీనియర్. చందన రెండేండ్లు డిటెయిన్డ్ అయింది. ఉమర్ వన్ ఇయర్ డిటెయిన్డ్ అయ్యాడు. ఆ తర్వాత ఇద్దరు క్లాస్‌మేట్స్ అయ్యారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారిందని ఎస్పీ పేర్కొన్నారు.

పెళ్లి చేసుకోవాలని కోరిన చందన..

అయితే తనను పెళ్లి చేసుకోవాలని ఉమర్‌ను చందన కోరింది. ఈ ఏడాది ఆగస్టు 19వ తేదీన ఉమర్‌ను చందన కోరుట్లకు పిలిపించింది. పెళ్లి చేసుకోవాలని అతన్ని కోరింది. ఇద్దరం కూడా లైఫ్‌లో సెటిల్ కాలేదని, తర్వాత పెళ్లి చేసుకుందామని చందనకు ఉమర్ చెప్పాడు. ఇదే విషయాన్ని వాట్సాప్ కాల్ ద్వారా ఉమర్ తల్లి సయ్యద్ అలియా, చెల్లి ఫాతిమా, స్నేహితుడు హాఫీజ్‌తో చందన మాట్లాడటం జరిగిందని ఎస్పీ తెలిపారు.

మ్యారేజ్ ప్లాన్‌లో భాగంగా.. అక్కకు వోడ్కా తాగించి చంపేసింది..

ఇక చందన మ్యారేజ్ కోసం ప్లాన్ చేస్తోంది. ఆగస్టు 28న కాల్ చేసి ఓ ఫంక్షన్ నిమిత్తం మా పేరెంట్స్ హైదరాబాద్ వెళ్తున్నారు. ఇంట్లో నేను, మా అక్కనే ఉంటాం. ఇంట్లో మనీ, బంగారం ఉంది. అది తీసుకొని పోయి పెళ్లి చేసుకుంటే.. సెటిలవుతామని ఉమర్‌కు చందన చెప్పింది. ఆగస్టు 28న ఉదయం హైదరాబాద్ నుంచి కారులో బయల్దేరి 11 గంటలకు కోరుట్లకు ఉమర్ చేరుకున్నాడు. ప్లాన్‌లో భాగంగా వోడ్కా బ్రీజర్ తెప్పించింది చందన. రాత్రి సమయంలో దీప్తి, చందన కలిసి వోడ్కా బ్రీజర్ తాగారు. రాత్రి 2 గంటల సమయంలో ఉమర్‌కు మేసేజ్ చేయడంతో ఇంటి వెనుకాల కారు ఆపి ఇంట్లోకి వచ్చాడు. అనంతరం ఇంట్లో ఉన్న బంగారం, నగదు తీస్తున్న సమయంలో దీప్తికి మెలకువ వచ్చి లేచింది. గట్టిగా అరిచింది. చందన తన వద్ద స్కార్ఫ్‌తో దీప్తి మూతికి, ముక్కుకు చుట్టింది. ఆమె సోఫా మీద పడిపోయింది. ఉమర్, చందన కలిసి ఆమె చేతులు కట్టేశారు. గట్టిగా అరవకుండా మూతికి ప్లాస్టర్ వేశారు. పది నిమిషాల తర్వాత దీప్తిలో చలనం లేకుండా పోయిందని పేర్కొన్నారు.

70 తులాల బంగారం, రూ. లక్షా 20 వేలతో పరార్..

అక్క అచేతన స్థితిలో ఉండిపోవడంతో.. ఇంట్లో ఉన్న ఒక లక్షా 20 వేల నగదు, 70 తులాల బంగారం బ్యాగులో వేసుకున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు దీప్తికి ప్లాస్టర్ తీసేసి వెళ్లారు. వోడ్కా తాగి చనిపోయినట్లు సీన్ క్రియేట్ చేశారు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో హైదరాబాద్‌కు బయల్దేరారు. ఉమర్ తల్లి, చెల్లి, బంధువుకు జరిగిన విషయం చెప్పి.. నగదు, బంగారంతో.. ముంబై, నాగ్‌పూర్ వెళ్లాలని చందన, ఉమర్ ప్లాన్ చేసుకున్నారు. అక్కడే పెళ్లి చేసుకుని, సెటిల్ అవ్వాలని అనుకున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో ఏ1 చందన, ఏ2 ఉమర్, ఏ3 సయ్యద్ అలియా, ఏ4 ఫాతిమా, ఏ5 హాఫీజ్‌గా చేర్చామని తెలిపారు. ఈ ఐదుగురిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ భాస్కర్ తెలిపారు.

అర్హులైన నిరుపేదలందరికీ నీడ కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

-రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,

-మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం అహ్మద్గూడలో డబుల్ బెడ్రూమ్ల కేటాయింపు,

హైదరాబాద్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలనే మంచి ఉద్దేశంతో డబుల్ బెడ్రూమ్లను నిర్మించి అర్హులైన నిరుపేదలందరికీ నీడ కల్పించడం జరుగుతుందని ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంచి ఆలోచన ధోరణితో వీటిని పారదర్శకంగా కేటాయిస్తున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ ? మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న అహ్మద్గూడలో శనివారం ముషీరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల సంబంధించి నియోజకవర్గానికి 500 మంది అర్హులైన లబ్ధిదారులకు 4,428 ఇళ్ళకు గాను 1,500 కి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి, ముషీరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాల లబ్ధిదారులకు 500 చొప్పున 1500 మందికి అలాట్మెంట్ సర్టిఫికెట్లను సైతం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల సాకారం చేయాలనే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్ళను అన్ని వసతులతో కట్టించి పంపిణీ చేయడం జరు గుతుందని ఇలాంటివి దేశంలో ఎక్కడ కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా మంత్రి తెలి పారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ కల నిజమైందని ఈ రోజు ఎంతో గొప్ప రోజు అని అన్నారు. అలాగే అర్హులైన పేదవారికి ఎలాంటి పైరవీలు, తదితరాలు లేకుండా పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించడం జరుగుతుందని దీనికి ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించడం జరిగిందని దీనివల్ల ఎలాంటి పరిస్థితుల్లో కూడా అనర్హులకు ఇళ్ళ కేటాయింపులు జరగకుండా అర్హులకు మాత్రమే ఇళ్ళు వచ్చేలా రూపొందించారని ఇది ఎంతో గొప్ప విషయమని మంత్రి మల్లారెడ్డి వివరించారు. దీనివల్ల పైరవీలు, రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారిఇ ఇళ్ళ కేటాయింపు జరుగుతుందని తెలిపారు. మూడు నియోజకవర్గాల్లో మొదటి విడతలో 1,500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అందచేయడం జరిగిందని మంత్రి తెలిపారు. దీంతో పాటు అర్హులైన మిగిలిన లబ్ధిదారులకు రెండు, మూడో, నాలుగవ దశల్లో డబుల్ బెడ్రూమ్లు కేటాయించడం జరుగుతుంని ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్లు అందచేయడం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం నిర్మించిన డబుల్ బెడ్రూమ్లలో అన్ని రకాల వసతులు, సౌకర్యాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అర్హులైన వారందరికీ దశల వారీ ఆ డబుల్ బెడ్రూమ్ల పంపిణీ జరుగుతుందని ప్రస్తుతం ఇళ్ళు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులకు తప్పకుండా ఇళ్ళు వస్తాయని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. డబుల్ బెడ్రూమ్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళను కేటాయిస్తామని దేశంలో ఇంత గొప్ప కార్యక్రమం ఎక్కడా లేదన్నారు. పేదలపై ఒక్క పైసా భారం పడకుండా ఖర్చు లేకుండా అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయడం తెలంగాణ రాష్ట్రం, సీఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేళ్ళ నుంచి మహిళలకు ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి పేరు మీదనే అందచేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మహిళల పేరుపైనే సొంత స్థలం ఉన్న వారికి గృహలక్ష్మీ పథకం కింద రూ.3 లక్షలు అందేసి ఇళ్ళు నిర్మించుకొనేలా చేసిందని తెలిపారు. గృహలక్ష్మీ పథకం కింద అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి కూడా సొంత ఇంటిని నిర్మింపచేయడం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ప్రస్తుతం దేశంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తోందని ఈ విషయంలో రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేస్తున్న కృషి ఎంతో ఉందని సమావేశంలో మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి టీహబ్ వంటి ఎన్నో రకాల వాటిని తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఈ విషయంలో ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీలో 9 లక్షల మంది హైదరాబాద్లోనే ఉద్యోగాలు చేస్తున్నారని ఇది మంత్రి కేటీఆర్ కృషికి నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలల ద్వారా ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ.1.25 లక్షలు వెచ్చిస్తూ ఉన్నత చదువులు చదివిస్తోందని... అలాగే నిరుపేదలకు ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు, ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్, దేశీ విద్య ద్వారా ప్రభుత్వం వారికి అన్ని రకాలుగా సహకరిస్తూ ఆదరిస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండటం ఎంతో అదృష్టమని ఆయన ప్రతి ఒక్కరి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను వేరే రాష్ట్రాలు ఆచరిస్తున్నాయని ఇది ఎంతో గర్వకారణమని ఈ విషయంలో ముఖ్యమంత్రిని అన్ని రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టే ప్రతి కార్యక్రమం ఎంతో గొప్పదని ఇక్కడ మనం చేపడుతున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం మూడు నియోజకవర్గాలకు నియోజకవర్గానికి 500 మందికి చొప్పున 1,500 మంది అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్లు కేటాయించడం జరిగిందని అన్నారు. పేదవారికి సొంతింటి కలను సాకారం చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన ఈ కార్యక్రమం ఒక యజ్ఞంలా ముందుకు సాగుతోందని అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్లు అందేలా చూస్తామని తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ కేటాయింపులో ఎలాంటి రాజకీయాలు, పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా చేపట్టడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందుతున్నాయని వారు ప్రస్తుతం ఎంతో ఆనందంగా, సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ దయాకర్ రెడ్డి, జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య, దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్పర్సన్ ప్రణీత గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు ఆర్డీవో రాజేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలకు మరింత పదును పెట్టాలి - తెలంగాణ గవర్నర్ తమిళి సై

గుంటూరు, సెప్టెంబర్ 2: విద్యార్థులు తమలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తి సామర్థ్యాలకు నిత్యం పదును పెడుతూ ఉండాలనీ, అప్పుడే అంతర్జాతీయంగా అన్ని రంగాల్లో నెలకొన్న పోటీతత్వాన్ని సమర్థంగా ఎదుర్కోగలరని తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందరరాజన్ పేర్కొన్నారు. ప్రతి రోజూ కొత్త టెక్నిక్స్ నేర్చుకోవాలని సూచించారు. శనివారం జరిగిన ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 3వ స్నాతకోత్సవానికి డాక్టర్ తమిళి సై ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్ అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవ వేదికపై పట్టభద్రులైన విద్యార్థులు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలనుద్దేశించి ప్రసంగించారు. భావి భారతావనికి క్రమ శిక్షణ గల విద్యార్థులను అందిస్తోన్న అధ్యాపకులకు తాను మొట్టమొదటి నమస్కారాన్ని తెలియజేస్తున్నానన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని చూశాక తాను ఏపీలో ఉన్నానా, లేక ఫారిన్ కంట్రీలో ఉన్నానా అన్న సందేహ

4వ పారిశ్రామిక విప్లవానికి ఇండియా నాయకత్వం వహించనుందా..!

నేడు ప్రపంచ మానవాళి 4వ పారిశ్రామిక విప్లవ దశలో వడివడిగా అడుగులు వేస్తున్నాయి. డిజిటల్ టెక్నాలజీ కొత్త రూపును సంతరించుకుంటున్నది. చందమామపై అడుగిడిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంతో భారతానికి ఎదురు లేకుండా పోతున్నది. ప్రపంచ దేశాలు ఇండియా వైపు ఆశ్చర్యపడుతూ, అసూయ కళ్ళతో చూస్తున్నారు. అగ్రదేశాలు ఇండియా సఫలత పట్ల నమ్మలేకుండా ఉన్నారు. అన్ని రంగాల్లో పటిష్ట ప్రగతి అడుగులు వేస్తున్న భారతం నేడు ప్రపంచ దేశాలకు నాయకత్వం వహించే దిశగా వడివడిగా పరుగిడుతున్నట్లు తోస్తున్నది. 1, 2, 3వ పారిశ్రామిక విప్లవ సమయాల్లో ఇండియా ప్రేక్షక పాత్రను మాత్రమే పోషించినట్లు వర్ణించబడుతున్నది. కాని నేడు పరిస్థితులు మారాయి. భారత యువశక్తి టెక్నాలజీ చక్రాల మీద విశ్వాసంతో లక్ష్యాలను అధిగమిస్తున్నది. చంద్రయాన్-3 ప్రయోగ విజయం మనకు కొత్త ఉత్తేజాన్ని నింపుతున్నది. నేటి 4వ పారిశ్రామిక విప్లవంలో ఇండియా ప్రపంచానికి నాయకత్వం వహించే అన్ని హంగులను అమర్చుకుంటున్నది.

1, 2, 3వ పారిశ్రామిక విప్లవాలు:

1765లో బొగ్గు, నీటి ఆవిరి శక్తి ఆధార తొలి పారిశ్రామిక విప్లవం ప్రారంభం కాగా, 1870లో చమురు, గ్యాస్ ఆధారిత 2వ పారిశ్రామిక విప్లవం ప్రారంభమైంది. కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, న్యూక్లియర్ ఆధారిత 3వ పారిశ్రామిక విప్లవం 1969లో వాడుకలోకి వచ్చింది. 2000లో 4వ ప్రారిశ్రామిక విప్లవం డిజిటల్ టెక్నాలజీ, ఇంటర్నెట్, పునరుత్పాదిక శక్తి వినియోగంతో ప్రారంభమైంది

4వ పారిశ్రామిక విప్లవ ప్రయోజనాలు:

నేడు సుస్థిరాభివృద్ధి, మానవ కేంద్రిత సులభ సేవలు, పర్యావరణ పరిరక్షణ లాంటి అంశాలకు సమాధానాలు వెతుకుతూ కృత్రిమ మేధ (ఏఐ-ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్), ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), బిగ్ డాటా, మెషిన్ లెర్నింగ్(ఎంఎల్), 5జీ టెక్నాలజీ, రోబోటిక్స్, బయోటెక్నాలజీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లాంటి అత్యాధునిక డిజిటల్ సేవలతో మానవాళి మరో అద్భుత 5వ పారిశ్రామిక విప్లవంలోకి అడుగిడుతున్నట్లు తోస్తున్నది. నేటి పారిశ్రామిక విప్లవంతో మానవ జీవన ప్రమాణాలు పెరగడంతో పాటు ప్రపంచ ఆర్థిక స్థితిగతులు, పారిశ్రామిక ఉత్పత్తులు, యంత్ర కార్యదక్షతలు కూడా మెరుగుపడుతున్నాయి. రవాణా వ్యవస్థలు, సమాచార వితరణ/లాజిస్టిక్స్ ప్రక్రియల్లో ఖర్చు విపరీతంగా తగ్గడం, సరఫరా శృంఖలాలు మరింత మెరుగుపడడం, వాణిజ్య ఖర్చులు తగ్గడం జరిగి మానవాళికి మేలును కలిగిస్తున్నది. యువ నైపుణ్య జనాభాను నియంత్రించడం, కొత్త కొత్త టెక్నాలజీలు వెల్లువెత్తడం, ఖచ్చితత్వం మెరుగుపడడం జరుగుతుంది. సమాజంలో అశాంతి, హింసాత్మక ధోరణులు తగ్గడం, ప్రజా పరిరక్షణ వ్యవస్థలు పటిష్ట పడడం జరుగుతున్నది.

4వ పారిశ్రామిక విప్లవ సవాళ్లు:

అసంఘటిత రంగంలో ఉద్యోగ ఉపాధులు తగ్గడం, శ్రామిక లోకపు మార్కెట్ ప్రభావంతో అసమానతలు పెరగడం, సురక్ష/నీతి/స్వల్ప దీర్ఘకాలిక సామాజిక ఆర్థిక సమస్యలు నెలకొనడం జరుగవచ్చు. వీటికి తోడుగా జాతీయ/అంతర్జాతీయ భద్రతలకు సంబంధించిన సమస్యలతో సంక్షోభాలు పుట్టుకురాచ్చని అంచనా వేస్తున్నారు. అతి ముఖ్యమైన సవాళుగా వ్యక్తిగత సమాచార భద్రత సాధించడం కష్టం అవుతుందని, దీనితో అనేక ఇతర సమస్యలు ముడిపడి ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

ఇండియాలో 4వ పారిశ్రామిక విప్లవ అడుగులు:

4వ పారిశ్రామిక విప్లవ టెక్నాలజీపై ఇండియా పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. మెషిన్ లెర్నింగ్, 3డి ప్రింటింగ్, డాటా అనాలిసిస్, ఐఓటి వంటి అంశాలు భారత్‌లో కేంద్రీకరించబడి దేశాభివృద్ధికి బాటలు వేయనున్నాయి. రాయబరేలీలో ఏర్పాటు చేసిన ఆధునిక రైల్వే స్మార్ట్ కోచ్ ఫాక్టరీ, సమరత్ స్కీమ్ ద్వారా ఉత్పత్తిదారులు/వ్యాపారులు/విక్రేతలు/వినియోగదారులకు మేలుకలగడం, డ్రోన్ టెక్నాలజీ వినియోగ సేవలకు ఊతం ఇవ్వడం, పాన్ ఇండియా 3డీ మ్యాపింగ్ ప్రోగ్రామ్ లాంటి కేంద్ర ప్రభుత్వ చర్యలు 4వ పారిశ్రామిక విప్లవాన్ని కొత్త పుంతలు తొక్కించనున్నాయి. 4వ పారిశ్రామిక విప్లవ ప్రగతితో అన్ని ఆదాయ వర్గాల ప్రజలు, దేశాలు పురోగతిని చవిచూడనున్నాయి. అత్యాధునిక టెక్నాలజీతో అధిక శాతం ప్రజలకు మేలు కలగడం ద్వారా కుటుంబాలు, సంస్థలు, ప్రజా సంఘాలు ప్రగతి పరుగులు పెట్టనున్నాయి. రానున్న అత్యాధునిక టెక్నాలజీతో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, మానవీయ అంశాలు మరో అడుగు ముందుకు వేయనున్నాయి. ఆధునిక టెక్నాలజీ మార్పులను ఆకళింపు చేసుకుంటూ, ఆ దిశగా సత్వర చర్యలు తీసుకుంటూ, ప్రాంతీయ పరిశ్రమను మార్చుకుంటూ, ప్రపంచ దేశాలకు భారతం మార్గదర్శకత్వం వహించే రోజులు ఎంతో దూరంలోలేవని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ప్రపంచ 4వ పారిశ్రామిక విప్లవాన్ని ఇండియా నాయకత్వం వహించగలదా..!

ఇండియాలో అమలు అవుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఆధార్ ఆధారిత యూపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేజ్) చెల్లింపులు, యువ భారతశక్తిని నాణ్యమైన ఉన్నత విద్యతో 4వ పారిశ్రామిక విప్లవ నైపుణ్య నిధిగా మలుచుకోవడం, అంకుర సంస్థలకు ప్రాణం పోయడం, సృజనను ప్రోత్సహించడం, వినూత్న ఆవిష్కరణల్ని అక్కున చేర్చుకోవడం, నూతన టెక్నాలజీ స్థాపనకు పెట్టుబడులు పెట్టడం, స్టార్ట్‌అప్స్‌కు ఊతం ఇవ్వడం, టెక్నాలజీ (ఆర్ అండ్ డి) పరిశోధనలకు ఆర్థిక నిధులు కేటాయిస్తూ ప్రాధాన్యం ఇవ్వడం, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాలను నెలకొల్పడం లాంటి రంగాల్లో చెప్పుకోదగిన ప్రగతి సాధించినప్పటికీ చేయవలసింది ఎంతో ఉందని మరువరాదు. జీవనాన్ని సరళం చేయడం, కొత్త అవకాశాలను కల్పించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం, డిజిటల్ ఎకానమిని వృద్ధి చేసుకోవడం, యూనివర్సిటీల్లో నైపుణ్య వికాసం/ పరిశోధనలకు పెద్ద పీట వేయడం, ఉన్నత విద్యాలయాలను పరిశ్రమలతో అనుసంధానం చేయడం, నూతన టెక్నాలజీని ఆదరిస్తూ, బోధనలో పట్టు సాధించడం లాంటి రంగాల్లో మరింత శ్రద్ధను తీసుకోవాల్సి ఉన్నది. 4వ పారిశ్రామిక విప్లవ అంశాల్లో భారతం ముందడుగు వేస్తే సమీప భవిష్యత్తులో ప్రపంచానికే భారతం నాయకత్వం వహించగలుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ దిశలో అడుగులు వేస్తున్న భారత ప్రభుత్వం జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదాన్ని దిక్కులు పిక్కటిల్లేలా తీసుకోవడం సముచితంగా ఉన్నది. అనేక ఇతర సమస్యలు దేశాన్ని పట్టి పీడిస్తున్నప్పటికీ, ఇప్పటికి భారతం సాధించిన అపూర్వ ప్రగతి అభినందనీయం, అనుసరణీయంగా తోస్తున్నది.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఎటూ తేలని మైనంపల్లి వ్యవహారం

-రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైన మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం
-బీఆర్ఎస్ రేసులో మంత్రి అల్లుడు, మాజీ ఎమ్మెల్యే కోడలు
-కేటీఆర్ నగరానికి వచ్చిన తర్వాతే తుది నిర్ణయం
-కాంగ్రెస్ టికెట్‌కు నందికంటి దరఖాస్తు

హైదరాబాద్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్ర రాజకీయాల్లో మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం చర్చనీయాంశమైంది. మంత్రి హరీశ్‌రావుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లోకెక్కిన బీఆర్ఎస్ సిటింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు విషయంలో అధిష్ఠానం ఆలోచించి అడుగులు వేస్తోంది. ఆయన్ను సస్పెండ్ చేయాలని పార్టీ నేతల నుంచి ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ మంత్రి కేటీఆర్ నగరానికి వచ్చిన తర్వాతే ఏదోక నిర్ణయం తీసుకోనున్నారు. మైనంపల్లిని సస్పెండ్ చేస్తే కాంగ్రెస్ పార్టీలోకి వెళతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే మైనంపల్లితో కాంగ్రెస్ సీనియర్ నేతలు చర్చలు జరిపినట్లు సమాచారం. బీఆర్ఎస్ అధిష్ఠానం మైనంపల్లికే టికెట్ ప్రకటించినప్పటికీ మంత్రి కేటీఆర్ నిర్ణయం ఆధారంగా చర్యలు ఉంటాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. బీజేపీ కూడా దరఖాస్తుల స్వీకరణకు సన్నద్ధమవుతోంది. దీంతో మల్కాజిగిరి నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అధికార పార్టీ నుంచి ఎవరు నిలబడుతారో.. ప్రత్యర్థి పార్టీల నుంచి ఎవరు కలబడుతారోనని స్థానికంగా చర్చ మొదలైంది.

కాంగ్రెస్‌కు దరఖాస్తు చేసుకున్ననందికంటి శ్రీధర్

కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని కోరుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ దరఖాస్తు చేసుకున్నారు. అయితే సురేష్ యాదవ్ కూడా దరఖాస్తు చేసుకున్నప్పటికీ శ్రీధర్ వైపే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మైనంపల్లిపై వేటు పడితే ఆయనకు కాంగ్రెస్ టికెట్ ఖరారు చేసే అవకాశం కూడా ఉందనే చర్చ జరుగుతోంది. బీజేవీ నుంచి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావుకే టికెట్ దాదాపు ఖరారు అయ్యిందనే ప్రచారం ఊపందుకున్నది. ఆయనతోపాటు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్, కార్పొరేటర్ శ్రావణ్‌తో పాటు అధిష్ఠానం అవకాశమిస్తే పోటీ చేస్తామని సీనియర్ నాయకులు జీకే హనుమంతరావు, బీజేవైఎం కోశాధికారి పీఎం సాయిప్రసాద్ పేర్కొంటున్నారు.

మైనంపల్లిని సస్పెండ్ చేస్తే ..తెరపైకి మరో ఇద్దరు..

బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును సస్పెండ్ చేస్తే పోటీ చేయడానికి కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దివంగత చింతల కనకారెడ్డి కోడలు, కార్పొరేటర్ శాంతిశ్రీనివా?సరెడ్డి ఆసక్తి చూపుతున్నారు. ప్రధానంగా మహిళల కోటా కింద శాంతిశ్రీనివా?సరెడ్డికి టికెట్ ఇవ్వాలనే ఆలోచనతో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి కేటీఆర్ నగరానికి వచ్చిన తర్వాత ప్రగతిభవన్‌లో ఆశావహులు కలిసి టికెట్ కేటాయించాలని కోరే అవకాశం కనిపిస్తోంది. 2018లో జరిగిన ఎన్నికల్లో మైనంపల్లి హనుమంతరావు బీజేపీ అభ్యర్థిపై దాదాపు 74 వేల మెజార్టీతో విజయం సాధించారు.

ఈనెల 15 న భారతీయ వాయుసేన క్లారికల్ ఉద్యోగాల రిక్రూట్మెంట్ ర్యాలీ

జిల్లాలోని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలి- జిల్లా కలెక్టర్.రాజర్షి షా.

మెదక్, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): ఈనెల 15వ తేదీన భారతీయ వాయుసేన లో అగ్నిపత్ స్కీం లో క్లారికల్ ఉద్యోగాల భర్తీకి డైరెక్ట్ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓపెన్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ర్యాలీ కేవలం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగ యువకులకు మాత్రమేనన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు అగ్నిపత్ స్కీమ్లో సెలక్షన్ అయిన అభ్యర్థులకు నాలుగు వు సంవత్సరాల తర్వాత 25% మందికి వాయిసేనలో ప్రేరణ క్రింద తిరిగి కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈనెల 15 న బేగంపేటలోని ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్ , ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో జరిగే డైరెక్ట్ రిక్రూట్మెంట్ ర్యాలీ కి విద్యార్హతల దృవపత్రాలు తో హాజరుకావాలని కోరారు. పోస్టింగ్ జాబ్ నోటిఫికేషన్ కు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్ సైట్ htt://agnipathvayu.cdac.in /AV / ద్వారా, పూర్తి వివరాలకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిని సంప్రదించాలన్నారు.

మద్యపాన వ్యసన విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలి

-యువత పెడదారి పట్టకుండా చూడాలి: హైకోర్టు అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రభుత్వం మద్యాపాన ఢీ అడిక్ సెంటర్స్(మద్యాపాన వ్యసన విముక్తి కేంద్రాలు) ఏర్పాటు చేసి యువత పెడదారి పట్టకుండా చూడాలని ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ తెలంగాణ రాష్ట్ర ప్రత్యామ్నాయ రాజకీయ కమిటీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం సికింద్రాబాద్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో మద్యం ఏరులై పారుతుందని,చిన్న వయసులోనే మద్యానికి బానిసలై యాక్సిడెంట్ ద్వారా వివిధ రకాల రోగాలతో ప్రాణాలు కోల్పోతున్నారని,వారి భార్యలు చిన్నతనంలోనే వితంతులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా హైకోర్టు ఆదేశాలు ఉన్నా,ఆదేశిక సూత్రాలు ఉన్నా తెలంగాణ లో మద్య నిషేధం చేయలేనప్పుడు, ప్రతి నియోజకవర్గంలో పది మద్యాపాన వ్యసన విముక్తి డీ అడిక్ సెంటర్లు ఏర్పాటు చేసి జనాలు మద్యానికి బానిసలు కాకుండా చూడాలని కోరారు.అలాగే ఐదువేల కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి మద్యం బారిన పడకుండా రాష్ట్ర ప్రజలకు డి అడిక్ సెంటర్లో అవగాహన తోపాటు మద్యం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని నాగుల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.

పార్టీలన్నీ కలిసికట్టుగా పోటీలోకి దిగితే బీజేపీ గెలుపు అసాధ్యం

ముంబై సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్): విపక్ష పార్టీలన్నీ ఐక్యంగా నిలిస్తే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపు అసాధ్యమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ముంబైలో జరిగిన 'ఇండియా' కూటమి రెండ్రోజుల సమావేశానంతరం మీడియా సంయుక్త సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, దేశ జనాభాలోని 60 మందికి ఈ వేదక ప్రాతినిధ్యం వహిస్తోందని, ఈ పార్టీలన్నీ కలిసికట్టుగా పోటీలోకి దిగితే బీజేపీ గెలుపు ముమ్మాటికీ అసాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నాం..

రెండ్రోజుల సమావేశంలో రెండు పెద్ద నిర్ణయాలు తీసుకున్నామని రాహుల్ వివరించారు. 14 మంది సభ్యులతో సమన్వయ కమిటీ ఏర్పాటు, సాధ్యమైనంత త్వరగా సీట్ల పంపకాలకు సంబంధించిన చర్చలు, నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించడం వీటిలో కీలకమని చెప్పారు. తొలి రెండు సమావేశాలు నాయకుల మధ్య చక్కటి అవగాహన ఏర్పడడానికి దోహదపడ్డాయని, అంతా ఒకేమాటపై కలిసికట్టుగా పోరాడాలనే సంకల్పాన్ని చాటిచెప్పాయని చెప్పారు. విభేదాలు అనేవి సహజమే అయినా, వాటిని నాయకులంతా కలిసికట్టుగా పక్కనపెట్టి ముందుకు వెళ్లాలనే పట్టుదలతో ఉండటం తనను విశేషంగా ఆకట్టుకుందని చెప్పారు. బీజేపీ, మోదీ అవినీతిని ఇండియా కూటమి బహిర్గతం చేసి నిరూపిస్తుందని అన్నారు.

అదానీ గ్రూపుపై చేసిన తాజా ఆరోపణలపై రాహుల్ మాట్లా?తూ, ప్రధానమంత్రికి, ఒక నిర్దిష్ట వ్యాపారవేత్తకు ఉన్న సంబంధం ప్రతి ఒక్కరూ చూశారని, ఇదే విషయాన్ని తాను నిన్న కూడా ప్రస్తావించానని అన్నారు. జీ-20 సమావేశం జరుగనున్న తరుణంలో ప్రధాని తన విశ్వసనీయత చాటుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. దేశంలోని పేద ప్రజల సొమ్ములను కొద్ది మందికి మళ్లించడమే మోదీ ప్రభుత్వం ఐడియాగా ఉందని ఆరోపించారు

పెద్దపల్లి ప్రజలు చల్లంగా ఉండాలి.. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలి: ఎమ్మెల్యే దాసరి

తిరుపతి, సెప్టెంబర్ 2:తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగసాయి మండపంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం అందజేశారు.

ఆలయం వెలుపల ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయాలని, బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా ప్రభావం చూపాలని వేడుకున్నట్లు చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడాలని, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని మొక్కుకున్నట్లు తెలిపారు.

హెచ్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజల పిల్లలకు అల్పాహారం పంపిణీ

హైదరాబాద్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హెచ్ పి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్ పర్సన్ కొమ్ము ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యం లో శుక్రవారం చందానగర్ పేద ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. హెల్ టాటామని ఫౌండేషన్ చర్మెన్ కాకుమాను జ్యోతి సహకారం తో అల్పాహారం పంపిణీ జరిగింది .ఈ కార్యక్రక్మం లో ఉషా రాణి, కె. ప్రవీణ్ కుమార్, జి.జగదాంబ, ప్రవీణ్ ఎస్‌కె, ఛారిటబుల్ సభ్యులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు: స్థానిక సంస్థల అదన కలెక్టర్ రమేష్

-పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.

మెదక్, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి):డాక్టర్లు సిబ్బంది లేకపోవడంపై ఆగ్రహం.మెదక్: వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన పాటించుకుంటే కఠిన చర్యలు తప్పవని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. శనివారం ఉదయూ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సమయంలో ఆసుపత్రిలో వైద్యులు ఎవరు హాజరు కాలేదు. హాజరు పట్టిక తనికీ చేశారు . సిబ్బంది హాజరు తక్కువగా ఉండడంతో అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారి తో ఫోన్లో మాట్లాడారు. ఆదేశించారు.



లైన్ మ్యాన్ పోస్టులకు పోల్ క్లైంబ్ పరీక్ష నిర్వహణ.

సంగారెడ్డి, ఆసెప్టెంబర్ 2: (నేటినిజం ప్రతినిధి):విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్ ఉద్యోగ నియామకం కోసం టి ఎస్ ఎస్ పీ డి సి ఎల్ విద్యుత్ శాఖ సంగారెడ్డి జిల్లా లో జూనియర్ లైన్ మ్యాన్ వ్రాత పరీక్షలో ఉతిర్నులైన అభ్యర్థులకు జిల్లా శనివారము నాడు కేంద్ర కార్యాలయం సంగారెడ్డి లో పోల్ క్లైంబింగ్ పరీక్ష ను నిర్వహించారు.ఈ కార్యక్రమ నిర్వహణలో సి జి యం రూరల్ జోన్ బిక్షపతి , యస్ ఈ మాధవరెడ్డి , యస్ ఏ ఓ. ప్రభు, డి ఈ టి శ్రీనివాస్ , మెదక్ డి ఈ టి రాంబాబు, సిద్దిపేట డిఈ టి శ్రీనాథ్ , జయప్రకాష్ , పి ఓ లక్ష్మీ నారాయణ, ఏ డి ఈ యస్ రామేశ్వర స్వామి , పి లక్ష్మణ్ , శ్రీ సుధాకర్ , శ్రీ కరుణాకర్ , శ్రీ నాగరాజ్ , సంతోష్ పవార్ , నిఖిల్ సురేష్, ప్రకాష్ జాదవత్ , యస్ బి ఈ యస్ మధుసూధన్, రాజేశ్వర స్వామి , అధికారులు, ధృవీకరణ సిబ్బంది పాల్గొన్నారు .

వల్మిడి సీతారామచంద్ర స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలి-..ఎంపీపీ ఈదురు రాజేశ్వరి .

మహబూబాబాద్, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ,స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య తో కలిసి వల్మిడి దేవస్థానం చైతన్య రథాన్ని ప్రారంభించడం జరిగింది .ఈ సంధర్భంగా సెప్టెంబర్ 4న పాలకుర్తి మండలం లోని వల్మిడి గ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం సీఎం కేసీఆర్ తో పాటు చిన జీయర్ స్వామి, మంత్రి హరీష్ రావు లచే ప్రారంభిస్తునందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి కోరారు. తరువాత రథాన్ని ఇంటి ఇంటికి తిప్పితూ, బొట్టు పెట్టి ఆహ్వానిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసి సుధాకర్, విఓఎలు రాయిపెల్లి మమత, అయ్యేరు మమత,ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, కొల్లూరి రమేష్,వార్డు సభ్యులు రాపోలు అన్నపూర్ణ,ఆవుల వసంత కొమురల్లి,గుంటుక కుమారస్వామి, మొగులగాని హరీష్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లపు పరమేష్, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

500 డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రారంభించిన మంత్రి పట్నం మహిందర్ రెడ్డి.



సంగారెడ్డి సెప్టెంబర్ 02 (నేటి నిజం ప్రతినిధి) శనివారం పటాన్ చెరువు నియోజకవర్గం కర్దా నూర్ లో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు మరియు భూగర్భ శాఖల మంత్రి పట్నం మహేందర్ రెడ్డి రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ తో కలిసి రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ నియోజకవర్గమునకు సంబంధించిన 500 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ పేద ప్రజల సొంతింటి కలను గౌరవ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నెరవేర్చరాని తెలిపారు. జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, తన్నీర్ హరిష రావు, చామకూర మల్లారెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉప సభాపతి పద్మారావు గౌడ్ 12 వేల మంది లబ్దిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఒక్కో ఇంటి నిర్మాణానికి 8,60,000/- ఖర్చు అయినదని తెలిపారు. కర్దానూర్ లో 2,160 ఇండ్లను నిర్మించగా మొదటి విడతలో రాజేందర్ నగర్ నియోజకవర్గమునకు 500 మంది లబ్దిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగినదని మంత్రి తెలిపారు. స్థానిక శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి కోరినట్లు స్థానిక ప్రజలకు 10 శాతం 54 ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. అభివృద్ధివరంగా జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో మంత్రి కేటీఆర్ ఫ్లై ఓవర్లు, బ్రిడ్జ్ లు, రోడ్లను సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధిని చేశారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు, బి.సి.బంధు, మైనార్టీలకు ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, రైతు భీమా, వంటి సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. ఇక్కడ అందజేసిన ఇండ్లు ఒక్కో ఇంటికి 60 నుండి 70 లక్షల వరకు ఉంటుందని అన్నారు. ఎవరు కూడా ఇండ్లను అమ్ముకోవద్దని, ఎవరికి కేటాయించిన ఇండ్లలో వారే ఉండాలని సూచించారు. అనంతరం ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు స్థానిక శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.

దొంగతనం చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసిన ఎస్ఐ రాజు

మహబూబాబాద్, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): :పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు లచ్చమ్మ ఇంట్లో తేది 28.08.2023 న బంగారం నగలు, వెండి పట్టీలు మరియు డబ్బులు దొంగతనం చేసిన వ్యక్తులను స్థానిక ఎస్సై రాజు వారి బృందంతో దర్యాప్తు చేసి అట్టి దొంగ తనం కేసులో చిట్యాల గ్రామానికి చెందిన o1 ఈదురు నవీన్ మరియు o2 ఈదురు నగేష్ నేరస్థుల వద్ద బంగారం నగలు, వెండి పట్టీలు మరియు డబ్బులను రికవరీ చేసి శనివారం రోజున అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపనైనదని తెలిపారు. కానిస్టేబుల్స్ ప్రవీణ్, శ్రీనివాస్ ,ప్రశాంత్ లు ఉన్నారు.

బి ఆర్ ఎస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం.

-పేదల సొంతింటి కల నెరవేర్చిన సి ఎం కే సి ఆర్.

-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు.

సంగారెడ్డి, ఆసెప్టెంబర్ 2: (నేటినిజం ప్రతినిధి):బిఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.

శనివారం పటాన్చెరు నియోజకవర్గం కొల్లూరు లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో మొదటి విడతగా 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి ప్రారంభించి,లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు డబ్బులు ఉన్నవారే తెల్లాపూర్ అమీన్పూర్ ప్రాంతాలలో ఉంటారన్న భావన ఉండేదని, ఇప్పుడు అదే ఏరియాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇచ్చారన్నారు. పేదల కలను నిజం చేసిన నిఖార్సైన నాయకుడు కేసీఆర్ అన్నారు.

9 వేల కోట్ల రూపాయల ఖర్చుతో హైదరాబాదులో ఒక లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించామని మంత్రి పేర్కొన్నారు. ఈ ఒక్క రోజు 11, 700 ఇండ్లను ఇస్తున్నా మన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని ప్రతి నెల ఇండ్లను ఇస్తామని మంత్రి తెలిపారు.

కొల్లూరులో సుమారు 60 లక్షల విలువ గల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు.

ఎలాంటి రెకమండేషన్, ఒక్క పైసా ఖర్చు లేకుండా,అప్పూ, మిత్తీ, లోను కాకుండా ప్రభుత్వమే లక్షల ఖర్చుతో ఉచితంగా పేదలకు అన్ని సౌకర్యాలతో ఇల్లు కట్టి ఇస్తుందన్నారు. హైదరాబాదులో నిర్మించిన టు బి హెచ్ కె ఆసియా ఖండంలోనే అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ అని పేర్కొన్నారు. నేడు అద్భుతమైన ఇళ్ళు కట్టామని,అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 2 బిహెచ్ కే కట్టించిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం అందరికీ గౌరవాన్ని ఇస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం కట్టిన చోట రేషన్ షాప్ ను, ప్రభుత్వాసుపత్రిని, అంగన్వాడి కేంద్రాన్ని త్వరలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆర్టీసీ అధికారులకు ఆదేశాలిచ్చి ఆర్టీసీ బస్సులను వేస్తామన్నారు. అదే విధంగా మసీదు, చర్చి, దేవాలయాన్ని నిర్మిస్తామని చెప్పారు. పేదల కలలను నిజం చేస్తూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లు ప్రజలకు చేరువ చేస్తున్న కెసిఆర్ ను మళ్లీ దీవించాలని మంత్రి కోరారు.

అనంతరం ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్, కార్వాన్ ,శేరిలింగంపల్లి, పటాన్చెరు, గోషామహాల్ నియోజకవర్గాల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఒక్కొక్క నియోజకవర్గంలో 500 మంది లబ్ధిదారులకు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు,పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి, ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ లు, జిహెచ్ఎంసి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బంగారు శుద్ధి కర్మాగారానికి భూమిపూజ

అమరావతి, సెప్టెంబర్ 2:, తుగ్గలి మండలం పగిడిరాయిబి జొన్నగిరి గ్రామాల మధ్య శనివారము బంగారు ,వజ్రాలు నిక్షేపాలు వెలికి తీసేందుకు అవసరమైన బంగారు శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయనున్నారు. రూ. 200 కోట్ల తో నిర్మించనున్న ఈ కర్మగారానికి జియో మైసూర్ సంస్థ చైర్మన్ చార్లెస్, మేనేజింగ్ డైరెక్టర్ హనుమాన్ ప్రసాదులు శనివారం పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు..

ప్రెస్ ఇన్ఫర్మేశన్ బ్యూరో కు ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ గా పదవీబాధ్యతల ను స్వీకరించిన శ్రీ మనీష్ దేశాయి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:పత్రికా సమాచార కార్యాలయం (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో.. పిఐబి) యొక్క ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ గా శ్రీ మనీష్ దేశాయి ఈ రోజు న పదవీబాధ్యతలను స్వీకరించారు. ఈ పదవి ని నిర్వహిస్తూ వచ్చిన శ్రీ రాజేశ్ మల్హోత్ర నిన్నటి రోజున పదవీవిరమణ చేయడంతో ఆయన తరువాత ఈ పదవి ని శ్రీ మనీష్ దేశాయి చేపట్టారు.

శ్రీ మనీష్ దేశాయి 1989 బ్యాచ్ కు చెందిన ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి. ఇంతకు ముందు, ఆయన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కు ప్రిన్సిపల్ డిజి గా వ్యవహరించారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అనేది ప్రభుత్వ ప్రకటనల మరియు అవుట్ రీచ్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది.

శ్రీ మనీష్ దేశాయి మూడు దశాబ్దాల పాటు సాగిన తన ప్రముఖ వృత్తి జీవనంలో ఫిల్మ్ స్ డివిజన్ కు డిజి గా, ఐఐఎమ్ సికి అడిషనల్ డిజి (పాలన మరియు శిక్షణ) గా, సిబిఎఫ్ సి కి ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సిఇఒ) గా వివిధ హోదాలలో సేవలను అందించారు. ఆయన ఫిల్మ్ స్ డివిజన్ లో ఉన్న తన పదవీకాలంలో ముంబయి లో నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ సినిమాను ఏర్పాటు చేయడంలో పాలుపంచుకొన్నారు.

శ్రీ మనీష్ దేశాయి ఒక దశాబ్దకాలానికి పైగా పిఐబి ముంబయి లో విధులను నిర్వహించారు. అప్పట్లో, గోవా లో ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) సహా వేరు వేరు జాతీయ కార్యక్రమాలు మరియు అంతర్జాతీయ కార్యక్రమాలు జరిగినప్పుడు వాటికి ప్రసార మాధ్యమాలకు సంబంధించిన కార్యకలాపాలను శ్రీ మనీష్ దేశాయి యే పర్యవేక్షించారు.

దిల్లీ మెట్రోప్రయాణికుల యాత్రలు కోవిడ్ కంటే పూర్వపు స్థాయిల ను అతిగమించడాన్ని ప్రశంసించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:దిల్లీ మెట్రో లో నిత్యం ప్రయాణించే వ్యక్తుల సంఖ్య లో వృద్ధి ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు.

గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల శాఖ కేంద్ర మంత్రి శ్రీ హర్ దీప్ సింహ్ పురీ 'చీ' లో ఒక పోస్టు ను పెడుతూ, అందులో దిల్లీ మెట్రో ద్వారా రోజూ ప్రయాణించే వారి సంఖ్య కోవిడ్ కంటే పూర్వం సంఖ్యల ను మించిపోయాయి, మరి ఇది ఇప్పటి వరకు చూస్తే అత్యధిక సంఖ్య అని తెలియజేశారు. దిల్లీ మెట్రో లో నిత్యం ప్రయాణించే వ్యక్తుల సంఖ్య 2020 ఫిబ్రవరి 10 వ తేదీ నాడు 66,18,717 గా ఉన్నది కాస్తా 2023 ఆగస్టు 28 వ తేదీ నాటి కి 68,16,252 కు పెరిగిపోయింది.

దీనికి ప్రధాన మంత్రి ప్రతిస్పందిస్తూ – "గొప్ప కబురు. మన పట్టణ కేంద్రాల లో ఆధునికమైనటువంటి మరియు హాయిని చేకూర్చేటటువంటి సార్వజనిక రవాణా సదుపాయాలు లభించేటట్టు పూచీ పడే దిశ లో మా ప్రభుత్వం పాటుపడుతూనే ఉంటుంది." అని 'చీ' లో పెట్టిన ఒక పోస్ట్ లో పేర్కొన్నారు.

'నా భూమి- నా దేశం' కార్యక్రమంలో భాగంగా ఈరోజు న్యూఢిల్లీ లో అమృత కలశ యాత్ర ప్రారంభించిన కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: నా భూమి- నా దేశం' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అమృత కలశ యాత్రను న్యూఢిల్లీ లో ఈరోజు కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర సమాచార , ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, కేంద్ర న్యాయ మరియు న్యాయ శాఖ మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘవాల్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి, సాంస్కృతిక శాఖ కార్యదర్శి తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో అమృత కలశ యాత్ర జరగడం పట్ల శ్రీ అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. 2047 ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాటికి నాటికి భారతదేశం అన్ని రంగాల్లో ప్రపంచంలో అగ్ర స్థానంలో ఉంటుందని శ్రీ షా అన్నారు. సంకల్ప సిద్ధి కార్యక్రమంతో అమృత కాలంలో భారతదేశం వున్నత శిఖరాలు చేరుతుందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఊహించిన భారతదేశం రానున్న 25 సంవత్సరాల కాలంలో రూపుదిదుకుంటుంది శ్రీ షా తెలిపారు.గత 75 ఏళ్లలో భారతదేశం సాధించిన విజయాలు సరిపోవని ఆయన అన్నారు. సుదీర్ఘ కాలం అణచివేత భారతదేశం లక్షలాది మంది త్యాగాల తర్వాత, స్వాతంత్ర్యం సాధించిందన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలంలో ప్రతి భారతీయునికి దేశాభివృద్ధిలో పాల్గొనే అవకాశం కల్పించి నవ భారతదేశం అభివృద్ధికి కృషి చేసిందన్నారు.

'నా భూమి- నా దేశం' కార్యక్రమాన్ని గొప్ప కార్యక్రమంగా వర్ణించిన శ్రీ షా పేరులోనే కార్యక్రమం గొప్పదనం కనిపిస్తుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి లక్షలాది మంది త్యాగాలు చేశారని తెలిపిన శ్రీ అమిత్ షా 1857 నుంచి 1947 వరకు 90 సంవత్సరాల పాటు స్వాతంత్ర్య సమరా యుద్ధం జరిగిందని వివరించారు. అసంఖ్యాకమైన తెలిసిన, తెలియని స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. మనసంతా దేశభక్తి భావాలు కలిగిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చేతితో మట్టి పట్టుకుని ప్రతిజ్ఞ చేసి త్యాగమూర్తులకు నివాళులు అర్పించి సంకల్ప సిద్ధి యాత్ర ప్రారంభించారని శ్రీ షా అన్నారు. ప్రతి వ్యక్తి, కుటుంబం, పౌరుడు, పిల్లలు నవ భారత దేశం నిర్మాణంలో పాల్గొనే విధంగా మానసికంగా సిద్ధం చేయడం లక్ష్యంగా కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు ప్రతి ఇల్లు, వార్డు, గ్రామం ఒక కుండలో 'మట్టి ట్టి' లేదా ధాన్యం సేకరణ జరుగుతుందని శ్రీ షా వివరించారు. అక్టోబర్ 1 నుంచి 13 వరకు బ్లాక్ స్థాయిలో అక్టోబర్ 22 నుంచి 27 వరకు రాష్ట్ర స్థాయిలో, కార్యక్రమాలు జరుగుతాయి. అక్టోబర్ 28-30 వరకు ఈ 7,500 కుండలు దేశ రాజధాని న్యూఢిల్లీ చేరుకుంటాయి.త్యాగమూర్తుల గౌరవార్థం ఢిల్లీలో అభివృద్ధి చేసిన అమృత వాటికలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ అమృత కలశం నుంచి మట్టిని ఉంచుతారని ఆయన వివరించారు. అమృత కాలంలో భారతదేశాన్ని గొప్పగా మార్చాలని ప్రతి పౌరుడికి గుర్తు చేస్తూనే ఉంటుంది అని శ్రీ షా అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అనేక కార్యక్రమాలను ఏకీకృతం చేసి ' నా భూమి నా దేశం' కార్యక్రమానికి రూపకల్పన చేసారని శ్రీ షా అన్నారు. ప్రతి భారతీయుడు ఈ కార్యక్రమంలో భాగమయ్యే అవకాశాన్ని కల్పిస్తున్నారని శ్రీ అమిత్ షా అన్నారు. దేశానికి మళ్లీ అంకితం కావాలనే లక్ష్యంతో 5 కార్యక్రమాలతో కొత్త సిరీస్‌ను రూపొందించామన్నారు. ఈ కార్యక్రమం కింద దేశంలోని ప్రతి గ్రామంలో శిలాఫలకం ఏర్పాటు అవుతుందని అన్నారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు దేశాభివృద్ధికి తోడ్పడే 'పంచ్ ప్రాణ్' ప్రతిజ్ఞ చేశారు. , అమృత్ మహోత్సవం ఉత్సవాల్లో భాగంగా వసుధ వందన కార్యక్రమం కింద 75 చెట్లు నాటి . వీరులకు సన్మానం చేసి జాతీయ జెండాను ఎగురవేశారు అని షా పేర్కొన్నారు. . ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన 2 లక్షలకు పైగా కార్యక్రమాలు దేశ ప్రజల్లో దేశభక్తి భావాలు పెంపొంది ంచాయని అన్నారు. కార్యక్రమాలు మేరీ మతి-మేరా దేశ్‌తో ముగుస్తా యని కేంద్ర హోంమంత్రి అన్నారు. బానిస మనస్తత్వాన్ని పారద్రోలి , సంప్రదాయాలను గౌరవిస్తూ అభివృద్ధి చెందిన భారతదేశం రూపకల్పన కోసం 'పంచప్రాణ్'ని చేపట్టాలని ఎర్రకోట ప్రాకారాల నుంచి దేశ ప్రజలందరికీ పిలుపు ఇచ్చారని శ్రీ షా గుర్తు చేశారు. ఐక్యత, సమగ్రత కోసం ప్రతి పౌరుడు కృషి చేసేలా చూసేందుకు 'పంచ్‌ప్రాణ్‌లు' ఉపకరిస్తాయని అని శ్రీ షా అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపును గౌరవిస్తూ దేశం మొత్తం హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో చేరిందని, ఈ దేశభక్తి భావం ఇటీవల మన చంద్రయాన్ చంద్రుడిపై శివశక్తి బిందువుకు చేరుకోవడం సహకరించిందని శ్రీ షా అన్నారు. దేశ ప్రజలందరూ. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం ఎగుర వేయడం వేసి దేశభక్తి చాటారు అని అన్నారు.

దేశ ప్రజలందరిని దేశ భవిష్యత్తు తో అనుసంధానం చేయడం, ప్రజల భావాలను దేశ ప్రగతి తో అనుసంధానం చేయడం, ప్రతి వ్యక్తి కృషిని దేశ ప్రగతి, అభివృద్ధితో అనుసంధానం చేయడం నాయకత్వానికి, బాధ్యతకు పరీక్ష అని శ్రీ అమిత్ షా వ్యాఖ్యానించారు. . ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో దేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు బాటలు వేస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లాంటి నాయకుడు చాలా కాలం తర్వాత మనకు లభించడం యావత్ దేశం అదృష్టమని అన్నారు. నేడు భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం నుంచి 5వ స్థానానికి చేరుకుంది అని తెలిపిన శ్రీ అమిత్ షా త్వరలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అన్నారు.

వైయస్ఆర్.. చరిత మరువదు నీ ఘనత

అమరావతి, సెప్టెంబర్ 2:దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి పురస్కరించుకుని ఆయన సేవలను ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు స్మరించుకున్నారు. ఆయన చిత్రపటానికి వైయస్ఆర్‌సిపి కర్నూలు, నంద్యాల జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శనివారం మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద నివాళులు అర్పించిన వారు, అక్కడ కొత్తగా మంజూరైన వైయస్ఆర్ పెన్షన్ కానుకకు సంబంధించి 34 మంది లబ్దిదారులకు నగదు అందజేశారు.

అనంతరం మేయర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో నేటికీ జీవించే ఉన్నారన్నారు. సంక్షేమ పథకాల ప్రదాత వైయస్ఆర్ అని కొనియాడారు. నిలువెత్తు తెలుగుదనం, సంప్రదాయం ఉట్టి పడే పంచెకట్టు, నిత్యం పేదల పక్షాన నిలిచే గుణం వైయస్ఆర్‌కే సాధ్యమన్నారు. 108, ఫీజు రీయింబర్స్మెంట్, పావలా వడ్డీ రుణాలు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ ఇలా ఎన్నో అందించి ప్రతి ఒక్కరి గుండెలో, ప్రతి ఇంటి లోగిలిలో వైయస్ఆర్ చిరస్మరణీయులయ్యారన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ గాజుల శ్వేతరెడ్డి, కార్పొరేటర్లు లక్ష్మిరెడ్డి, మిద్దె చిట్టమ్మ, నారయణరెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్ ఆర్.రాజు, నాయకులు కనికే శివరాం స్వామి, కె.అనిల్ కుమార్, రవీంద్రనాథ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, రామసుబ్బయ్య, తిరుపాలు శ్రీనివాస యాదవ్, లక్ష్మిపతి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ గా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్, సెప్టెంబర్ 2: నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ గా సత్యనారాయణ శనివారం నిజామాబాద్ నగరంలోని సిపి కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సత్యనారాయణను శుక్రవారం సాయంత్రం నియ మిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశా లు జారీ చేసింది. రాచకొండ జాయింట్ సీపీగా, గతంలో రామగుండం, కరీంనగర్ పోలీస్? కమిషనర్?గా ఆయన పని చేశారు. ఈ సందర్భంగా సిపిని పలువురు మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలి.. మహిళలకు మంత్రి ఎర్రబెల్లి పిలుపు

వరంగల్, సెప్టెంబర్ 2:సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మానవీయ కోణంలో ఆయన పరిపాలన కొనసాగిస్తున్నారని.. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వివోఏలకు గౌరవ వేతనాలు ఇస్తున్నారని.. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు.. ఇలా అందరికీ వేతనాలు పెంచారని గుర్తు చేశారు. ఇటీవల వివోఏలకు గౌరవ వేతనాలు పెంచిన నేపథ్యంలో పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ కు ఆత్మీయ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. మహిళలు ఆత్మగౌరవంతో బతికే విధంగా చర్యలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆయన రుణం తీర్చుకోవాలని అన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం కేసీఆర్ మహిళల అభివృద్ధికి, వారి సాధికారతకు పెద్దపీట వేస్తూ అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. బీఆర్ఎస్ పరిపాల నలోనే రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న వివోఏ ల గౌరవ వేతనాలను పెంచి, కేసీఆర్ మహిళల పట్ల తన అభిమా నాన్ని చాటుకున్నారని అన్నారు. ఆయన రుణం తీర్చుకోలేనిదని.. ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సభలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వివోఏలు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే బోర్డు చైర్ పర్సన్, సీఈఓ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి జయ వర్మ సిన్హా అత్యున్నత పదవిలో నియమితులైన మొదటి మహిళ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:రైల్వే బోర్డు చైర్ పర్సన్, సీఈఓగా శ్రీమతి జయ వర్మ సిన్హా ఈరోజు బాధ్యతలు చేపట్టారు. కేబినెట్ నియామకాల కమిటీ శ్రీమతి నియామకానికి ఆమోదం తెలిపింది.

అత్యున్నత రైల్వే బోర్డు చైర్‌పర్సన్,సీఈఓగా నియమితులైన మొదటి మహిళ శ్రీమతి జయ వర్మ సిన్హా.

దీనికి ముందు శ్రీమతి. జయవర్మ సిన్హా రైల్వే బోర్డు సభ్యురాలిగా (ఆపరేషన్స్ అండ్ బిజినెస్ డెవలప్ మెంట్) పనిచేశారు.

భారతీయ రైల్వేల సరుకు రవాణా, ప్రయాణీకుల సేవ లను శ్రీమతి సిన్హా పర్యవేక్షించారు.

శ్రీమతి జయ వర్మ సిన్హా 1988లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్ టీఎస్)లో చేరారు. భారతీయ రైల్వేకు 35 సంవత్సరాలకు పైగా ఆమె సేవలు అందిస్తూ వస్తున్నారు. రైల్వే బోర్డ్ మెంబర్ (ఆపరేషన్స్ బిజినెస్ డెవలప్‌మెంట్), , ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ అదనపు సభ్యురాలు , వంటి పలు కీలక పదవుల్లో శ్రీమతి జయ వర్మ సిన్హా పనిచేశారు. రైల్వే బోర్డులో వాణిజ్య, ఐటీ, విజిలెన్స్‌లో విస్తరించి ఉన్న విభిన్న పదవులను ఆమె నిర్వర్తించారు.ఆగ్నేయ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా నియమితులైన మొదటి మహిళ కూడా శ్రీమతి జయ వర్మ సిన్హా గుర్తింపు పొందారు. బంగ్లాదేశ్‌లోని ఢాకాలోని భారత హైకమిషన్‌లో రైల్వే సలహాదారుగా శ్రీమతి జయ వర్మ సిన్హా పని చేసిన సమయంలో కోల్‌కతా నుండి ఢాకా వరకు ప్రసిద్ధ మైత్రి ఎక్స్‌ప్రెస్ ప్రారంభమయింది. అలహాబాద్ విశ్వవిద్యాలయం లో చదివిన శ్రీమతి సిన్హా ఫోటోగ్రఫీ పట్ల ఆసక్తి చూపిస్తారు.

7 నాన్-ఫెర్రస్ రిఫైన్డ్ మెటల్ ఉత్పత్తుల కోసం 3 నాణ్యత నియంత్రణ ఆర్డర్‌ల నోటిఫికేషన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:గనుల మంత్రిత్వ శాఖ 2023 ఆగస్టు 31న టెక్నికల్ రెగ్యులేషన్స్ నోటిఫికేషన్ ప్రక్రియను అనుసరించి ఏడు అంశాలపై మూడు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌లను (క్యూ సి ఓలు) నోటిఫై చేసింది. ఈ క్యూ సి ఓలు నోటిఫికేషన్ తేదీ నుండి మూడు నెలల నుండి అమలులోకి వస్తాయి. ఈ క్యూ సి ఓలు బీ ఐ ఎస్ చట్టం కింద గనుల మంత్రిత్వ శాఖ వెలువరించిన మొదటి సాంకేతిక నిబంధనలను సూచిస్తాయి.

అల్యూమినియం మరియు అల్యూమినియం మిశ్రమాల కోసం క్యూ సి ఓ దేశీయ ఉత్పత్తి మరియు అల్యూమినియం మరియు అల్యూమినియం మిశ్రమం (కడ్డీలు మరియు కాస్టింగ్) అధిక స్వచ్ఛత ప్రాథమిక అల్యూమినియం కడ్డీ; బేరింగ్లు కోసం అల్యూమినియం మిశ్రమం కడ్డీలు; రీమెల్టింగ్ కోసం ప్రాథమిక అల్యూమినియం కడ్డీలు; మరియు అల్యూమినియం కడ్డీలు, బిల్లెట్లు మరియు వైర్ బార్లు (ఈ సీ గ్రేడ్) కోసం తగిన భారతీయ ప్రమాణాల ప్రకారం నిర్బంధ ధృవీకరణను తప్పనిసరి చేస్తుంది. మిగిలిన రెండు క్యూ సి ఓలు రాగి మరియు నికెల్ పౌడర్ కోసం తగిన ప్రమాణాలను అందిస్తాయి.

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీ ఐ ఎస్) సంబంధిత పరిశ్రమల సంఘాలు మరియు వాటాదారులతో సంప్రదింపులతో కూడిన విస్తృతమైన ప్రక్రియ తర్వాత మూడు క్యూ సి ఓలను ప్రకటించాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ వెబ్‌సైట్‌లో సభ్య దేశాల నుండి వ్యాఖ్యలను ఆహ్వానించడానికి 60 రోజుల వ్యవధి తో డ్రాఫ్ట్ క్యూ సి ఓలను హోస్ట్ చేశారు మరియు వాటాదారుల నుండి వ్యాఖ్యల కోసం 60 రోజుల వ్యవధి తో మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో హోస్ట్ చేశారు. కేంద్ర గనుల మంత్రి ఆమోదం పొందిన తర్వాత మరియు శాసన శాఖ ద్వారా పరిశీలన తర్వాత క్యూ సి ఓలను ఖరారు చేయడం జరిగింది.

గనుల మంత్రిత్వ శాఖ దేశంలో నాన్-ఫెర్రస్ లోహాల రంగానికి నాణ్యత నియంత్రణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తోంది. దాని కోసం, నాన్-ఫెర్రస్ మెటల్ విలువ గొలుసులోని అప్‌స్ట్రీమ్ ఉత్పత్తులపై (రిఫైన్డ్ మెటల్) మరిన్ని క్యూ సి ఓల కోసం మంత్రిత్వ శాఖ బీ ఐ ఎస్ తో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది.

తప్పనిసరి క్యూ సి ఓల అభివృద్ధి తక్కువ నాణ్యత ప్రమాణాల ఉత్పత్తుల దిగుమతులను అరికట్టడానికి, అక్రమమైన వాణిజ్య పద్ధతులను నిరోధించడానికి మరియు పారిశ్రామిక వినియోగదారులతో సహా దేశీయ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తుల సరఫరాను నిర్ధారించడంలో సహాయపడుతుంది. నోటిఫైడ్ క్యూ సి ఓ లు వినియోగదారు పరిశ్రమ ప్రయోజనాల కోసం అల్యూమినియం మెటల్ మరియు మిశ్రమాలు, రాగి మరియు నికెల్ యొక్క ప్రమాణం మరియు నాణ్యతను నిర్ధారిస్తాయి. అదే సమయంలో, క్యూ సి ఓలు ఈ ఉత్పత్తులలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా భారతీయ ఉత్పత్తి నాణ్యతను నిర్ధారిస్తాయి. అంతర్జాతీయ మార్కెట్లో 'మేక్ ఇన్ ఇండియా' బ్రాండ్ విలువను పెంచుతాయి. ప్రధానమంత్రి ఆత్మ నిర్భర్ భారత్ దృక్పథాన్ని సాకారం చేయడానికి ఉద్దేశించిన అనేక కార్యక్రమాలలో గనుల మంత్రిత్వ శాఖ యొక్క క్యూ సి ఓలు నోటిఫికేషన్‌లు ఉన్నాయి.ః

అట్టహాసంగా "చెన్నై షాపింగ్ మాల్" ప్రారంభం

- సినీనటి కృతిశెట్టి.. మంత్రి పువ్వాడ చేతుల మీదుగా 17వ షోరూం ఆరంభం
- ఖమ్మంలో సందడి చేసిన సినీనటి కృతిశెట్టి, జబర్దస్త్ టీమ్
- సరికొత్త హంగులతో ఖమ్మంలో రెండవ బ్రాంచ్ ప్రారంభం
- భారీగా తరలివచ్చిన అభిమానులు

ఖమ్మం, సెప్టెంబర్ 2:(నేటి నిజం ప్రతినిధి): ఖమ్మంలో అదనాతన హంగులతో సరికొత్తగా రూపుదిద్దుకున్న "ది చెన్నై షాపింగ్ మాల్" అట్టహాసంగా ప్రారంభమైంది. ఖమ్మంలోని బైపాస్ రోడ్డు కొత్త బస్టాండ్ సమీపంలో నిర్మించిన 17వ చెన్నై షాపింగ్ మాల్ షోరూమ్ ను ప్రముఖ సినీనటి కృతిశెట్టి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి అజయ్ కుమార్ లు షోరూంను ప్రారంభించారు. ప్రారంభ వేడుక శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సినీనటి కృతిశెట్టి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి అజయ్ కుమార్, షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్లు మర్రి జనార్దన్ రెడ్డి, మర్రి వెంకటరెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, మర్రి జమునా రెడ్డి, మర్రి మధుమతిలు జ్యోతి ప్రజ్వలన చేసి షోరూం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. పట్టు, ఫ్యాన్సీ శారీస్, ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్, మెన్స్ వేర్, జ్యూయాలరీ, పలు వస్త్ర అభరణాల విభాగాలను ప్రారంభించారు. సినీనటి కృతిశెట్టి మాట్లాడుతూ... చెన్నై షాపింగ్ మాల్ ది బెస్ట్ షాపింగ్ మాల్. నాణ్యత, నమ్మకం గల చెన్నై షాపింగ్ మాల్ ను ఆదరించండి తక్కువ ధరలకే వస్త్ర, అభరణాలను పొందండి. ఖమ్మంలో రెండవ బ్రాంచ్, రాష్ట్రంలో 17వ షోరూం ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందని, అన్ని షోరూ ంలో కంటే నమ్మకమైన, నాణ్యమైన, సరసమైన ధరలకు లభించే వస్త్ర, అభరణాలు చెన్నై షాపింగ్ మాల్ లోనే లభిస్తాయని ప్రముఖ సినీనటి కృతిశెట్టి అన్నారు. మీ ఇంట జరిగే వేడుక ఏదైనా ఆ వేడుకకు గౌరవాన్ని తెచ్చే విధంగా వస్త్రాలు "చెన్నై షాపింగ్ మాల్" లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. మీ ఆదరభి మానాలు నాకు ఎల్లాకాలం ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, అందుకు మీ ప్రేమ ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా కృతిశెట్టి నూతన పట్టు వస్త్రాలను ప్రదర్శిం చారు. బంగారు, వెండి అభరణాలను ధరించి చూపరులను కనువిందు చేశారు. ఖమ్మంకు సినీనటి కృతిశెట్టి రావడంతో అభిమానులు భారీగా తరలివచ్చారు. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయింది. కేరళ కళాకారుల నృత్యాలు, జబర్దస్త్ టీం హాస్యవల్లరి అభిమానులను ఆకట్టుకున్నాయి. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయింది. కేరళ కళాకా రుల నృత్యాలు, జబర్దస్త్ టీం శివారెడ్డి, ముక్కు అవినాష్, అదిరే అభి, యాం కర్ మృదుల, తాగుబోతు రాజమౌళిల హాస్య వల్లరి అభిమానులను ఎంతో ఆకట్టుకున్నాయి.

ఓటు వేస్తనే .. పాలకులను నిలదీసే హక్కు : సాయి చౌదరి

వికారాబాద్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్).: ఓటు వేయని వారికి పాలకులను నిలదీసే హక్కు ఉండదని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ చైర్మన్ సాయి చౌదరి తాడికొండ అన్నారు. ఓటు వేసినప్పుడు మాత్రమే ఆ హక్కును సంపాదించుకోగలుగుతామని, 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని, ఎన్నికల్లో కచ్చితంగా దాన్ని వినియోగించుకోవాలి అని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ చైర్మన్ సాయి చౌదరి తాడికొండ పిలుపునిచ్చారు. నేడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో 90% పోలింగ్ జరగాలన్నది తన ఆకాంక్షని పేర్కొన్నారు. యువతకు ప్రత్యేకించి మొదటిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారికి, తప్పనిసరిగా ఓటు వేయండి అని సాయి చౌదరి తాడికొండ పిలుపునిచ్చారు. ఓటు వేయకుండా పాలకులను డిమాండ్ చేసే హక్కు మనకు ఉండబోదని స్పష్టం చేశారు. ఓటు వేయకుండా ఏసీ హాల్ లో కూర్చుని డిబేట్లో చర్చించడం, వాగ్వాదాలు చేయడం వల్ల ప్రయోజనం ఉండబోదన్నారు. ఓటు వేసే క్రమంలో ఎవరి ప్రలోభాలకు లొంగవద్దని, అది మన భవిష్యత్తును దెబ్బతీస్తుందని చైర్మన్ సాయి చౌదరి అన్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని, అభ్యర్థుల ఎంచుకునే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని, మన భవిష్యత్తును సంతోషదాయకంగా నిలుపుకోవాలన్న ఆకాంక్షను ఓటు వేసే క్రమంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మరిచిపోవద్దని సాయి చౌదరి తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ఓటు వేస్తామంటూ ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మన దేశ ఎన్నికల ప్రక్రియను వివిధ దేశాల ప్రతినిధుల అధ్యయనం చేసి ప్రశంసిస్తున్నారని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమమునకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, డాక్టర్ భక్తవత్సలం, విశ్వ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పునరుత్పాదక ఇంధనం మరియు డీకార్బనైజేషన్‌లో కలిసి పనిచేయనున్న ఎన్‌టిపిసి మరియు ఓఐఎల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:భారత దేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పవర్ యుటిలిటీ కార్పొరేషన్ మరియు దేశంలోని రెండవ అతిపెద్ద జాతీయ చమురు మరియు గ్యాస్ కంపెనీ పునరుత్పాదక శక్తి రంగంలో కలిసి పనిచేయడానికి చేతులు కలిపాయి. అవును ఎన్‌టిపిసి లిమిటెడ్ మరియు ఆయిల్ ఇండియా లిమిటెడ్ 31 ఆగస్టు 2023న ఈ మేరకు ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. పునరుత్పాదక శక్తి, గ్రీన్ హైడ్రోజన్ మరియు దాని ఉత్పన్నాలు మరియు భూఉష్ణ శక్తి వినియోగంతో సహా డీకార్బనైజేషన్ కార్యక్రమాలలో సహకారాన్ని అన్వేషించడానికి ఇది ఉపకరిస్తుంది. కార్బన్ సీక్వెస్ట్రేషన్ వంటి రాబోయే డీకార్బనైజేషన్ టెక్నాలజీలపై పరిజ్ఞానం మరియు అనుభవాన్ని పంచుకోవడానికి కూడా ఈ ఎమ్ఒయు దోహదపడుతుంది.ఎమ్ఒయు ద్వారా రెండు మహారత్న దిగ్గజాలు పునరుత్పాదక శక్తి రంగంలో తమ ముద్రను పెంచుకోవాలని మరియు 2070 నాటికి నికర జీరోను సాధించాలనే దేశ లక్ష్యాన్ని సాధించే దిశగా స్థిరమైన పరిష్కారాలలోకి ప్రవేశించాలని ఉద్దేశించారు.

ఈ ఎంఓయుపై న్యూఢిల్లీలో సంతకం జరిగింది. కార్యక్రమంలో ఎన్‌టిపిసి సిఎండి శ్రీ గురుదీప్ సింగ్, ఓఐఎల్ సిఎండి డా.రంజిత్ రాత్; మరియు వారి ఫంక్షనల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎన్‌టిపిసి పవర్ సెక్టార్ వాల్యూ చైన్‌లో ఉంది. దీని మొత్తం స్థాపిత సామర్థ్యం 73,024 ఎండబ్ల్యూ. ఆయిల్ ఇండియా లిమిటెడ్ అనేది ముడి చమురు మరియు సహజ వాయువు యొక్క అన్వేషణ, అభివృద్ధి మరియు ఉత్పత్తి వ్యాపారంలో నిమగ్నమై ఉన్న ప్రభుత్వ-యాజమాన్య చమురు కంపెనీ.

2032 సంవత్సరం నాటికి 60 జిడబ్ల్యూ పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని సాధించడానికి ఎన్‌టిపిసి కట్టుబడి ఉంది. ఇది గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ మరియు ఎనర్జీ స్టోరేజ్ డొమైన్‌లో ప్రధాన సంస్థగా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. హైడ్రోజన్ బ్లెండింగ్, కార్బన్ క్యాప్చర్ మరియు ఫ్యూయల్ సెల్, బస్సులు వంటి డీకార్బొనైజేషన్ దిశగా కంపెనీ అనేక కార్యక్రమాలను చేపడుతోంది.

నీతి ఆయోగ్ 'కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్, అండ్ స్టోరేజ్ (సిసియుఎస్) పాలసీ ఫ్రేమ్‌వర్క్ మరియు డిప్లాయ్‌మెంట్ మెకానిజం ఇన్ ఇండియా'పై అధ్యయన నివేదికను విడుదల చేసింది.

టాటా ఎస్ఐఏ ఎయిర్‌లైన్స్‌ను ఎయిర్ ఇండియాలో విలీనం చేయడానికి, ఎయిర్ ఇండియాలో సింగపూర్ ఎయిర్‌లైన్స్ కొంత వాటాను కొనుగోలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:టాటా ఎస్ఐఏ ఎయిర్‌లైన్స్‌ను ఎయిర్ ఇండియాలో విలీనం చేయడానికి, ఎయిర్ ఇండియాలో సింగపూర్ ఎయిర్‌లైన్స్ కొంత వాటా కొనుగోలు చేయడానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదించింది. పార్టీలు పాటించే స్వచ్ఛంద కట్టుబాట్లకు లోబడి ఈ అనుమతులు జారీ చేసింది.

ప్రతిపాదిత కొనుగోలు ద్వారా (ఎ) టాటా ఎస్ఐఏ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ (టీఎస్ఏఎల్/విస్తారా) ఎయిర్ ఇండియా లిమిటెడ్‌లో (ఏఐఎల్/ఎయిర్ ఇండియా) విలీనం అవుతుంది. విలీన సంస్థగా ఏఐఎల్ మనుగడలో ఉంటుంది. (బి) విలీన సంస్థలో సింగపూర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ (ఎస్ఐఏ), టాటా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టీఎస్‌పీఎల్) నిర్దిష్ట వాటాలు కొనుగోలు చేస్తాయి (సి) విలీన సంస్థలో ఎస్ఐఏకి ప్రాధాన్యత ప్రాతివదికన అదనపు వాటాల కేటాయింపు జరుగుతుంది.

టీఎస్‌పీఎల్ అనేది పెట్టుబడుల సంస్థ. ఇది, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద 'కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ'గా నమోదైంది. టీఎస్‌పీఎల్ (తాలస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా) 27 జనవరి 2022న ఏఐఎల్ కొనుగోలును పూర్తి చేసింది.

ఏఐఎల్ (తన సంపూర్ణ యాజమాన్యంలోని అనుబంధ సంస్థలైన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్, ఏఐఎక్స్ కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి) (ఎ) దేశీయ షెడ్యూల్డ్ విమాన సర్వీసులు (బి) అంతర్జాతీయ షెడ్యూల్డ్ విమాన సర్వీసులు (ఏఐఎక్స్ కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ వ్యాపారంలో లేదు) (సి) సరకు రవాణా సేవలు (డి) చార్టర్ విమాన సేవలను అందించే వ్యాపారం చేస్తోంది.

టీఎస్ఏఎల్ అనేది టీఎస్‌పీఎల్ డ ఎస్ఐఏ మధ్య ఏర్పడిన జాయింట్ వెంచర్. ఇందులో టీఎస్‌పీఎల్ డ ఎస్ఐఏకు వరుసగా 51%, 49% వాటాలు ఉన్నాయి. టీఎస్ఏఎల్ "విస్తారా" బ్రాండ్ పేరుతో పని చేస్తోంది. టీఎస్ఏఎల్ (ఎ) దేశీయ షెడ్యూల్డ్ విమాన సర్వీసులు (బి) అంతర్జాతీయ షెడ్యూల్డ్ విమాన సర్వీసులు (సి) సరకు రవాణా సేవలు, (డి) చార్టర్ విమాన సేవలు (దేశీయ డ అంతర్జాతీయ) అందించే వ్యాపారం చేస్తోంది.

ఎస్ఐఏ అనేది ఎస్ఐఏ గ్రూపు కంపెనీలకు మాతృ సంస్థ. ఎస్ఐఏ కూడా ప్రయాణీకులను, సరకును వాయు మార్గాన రవాణా చేసే వ్యాపారంలో ఉంది. వీటితో పాటు ఇంజినీరింగ్ సేవలు, పైలట్‌లకు శిక్షణ, ఎయిర్ చార్టర్‌లు, పర్యటన కార్యకలాపాలు, సరుకుల విక్రయం, సంబంధిత కార్యకలాపాలను ఎస్ఐఏ గ్రూపు నిర్వహిస్తోంది.

శ్రీశైలంలో ముగిసిన వరుణ జపాలు

అమరావతి, సెప్టెంబర్ 2:వర్షాభావ పరిస్థితులు తొలగి సకాలంలో తగినంత మేరకు వర్షాలు కురిసి రాష్ట్రంతోపాటు దేశం సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో శ్రీశైల దేవస్థానం వరుణ హోమాలు, వరుణ జపాలు జరిపించింది. దీంతో వరుణ దేవుడు అనుగ్రహించడం వల్ల తగినంత వర్షాలు కురుస్తాయని ప్రతీతి. గత నెల 26 నుంచి నిర్వహించిన వరుణ జపాలు శనివారంతో ముగిశాయి.

శనివారం వరుణ జపాల ముగింపు సందర్భంగా యాగ పూర్ణహుతి జరిపించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో నూతన వస్త్రాలు, పలు సుగంధ ద్రవ్యాలు యజ్ఞ గుండంలో ఆహుతిగా సమర్పించారు.

జపాలు నిర్వహిస్తున్నప్పుడే శ్రీశైలంలో హఠాత్తుగా భారీ వర్షం కురవడం విశేషం. ఈ రోజుల్లో శ్రీశైలంతోపాటు పలు ఇతర చోట్ల కూడా వర్షం కురిసినట్లు తెలుస్తోంది. వరుణ జపాల సమయంలో వర్షం కురవడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వరుణ జపాల పూర్ణాహుతి కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎస్ లవన్న, స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు శివ ప్రసాద్ స్వామి, అధ్యాపక పూర్ణానంద ఆరాధ్యులు, సీనియర్ వేద పండితులు రాధాక్రుష్ణ శర్మ పాల్గొన్నారు

. ప్రతి రోజు జరిగిన కార్యక్రమాల్లో పలువురు అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, పండితులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాగల మూడు రోజుల్లో తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు

-వయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ

హైదరాబాద్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాగల మూడు రోజుల్లో తెలంగాణవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. పలుజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.ఆదివారం నుంచి సోమవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అంచనా వేసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. సోమవారం నుంచి మంగళవారం వరకు పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని, పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని అంచనా వేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వివరించింది.

వైఎస్ఆర్ వర్ధంతి సభ - ఘనంగా నివాళులర్పించిన కుటుంబ సభ్యులు

అమరావతి, సెప్టెంబర్ 2: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.. వైఎస్సార్ ఘాట్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సీఎం జగన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులు, పలువురు మంత్రులు, వైసీపీ నేతలు కూడా వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.

ఇక, అంతకుముందు ఈరోజు ఉదయం వైఎస్ షర్మిల ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. శుక్రవారమే ఇడుపులపాయకు చేరుకున్న షర్మిల.. ఈరోజు ఉదయం తన తల్లి విజయమ్మతో కలిసి వైఎస్సార్ ఘాట్‌కు వెళ్లి నివాళులర్పించారు.ఇదిలాఉంటే, వైఎస్సార్‌ను గుర్తుచేసుకుంటూ సీఎం జగన్ సోషల్ మీడియాలో భావోద్వేగంతో కూడిన పోస్టు చేశారు. "నాన్నా మీరు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది. భౌతికంగా మా మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే లీడర్ మీరు. మీ పట్ల ప్రజలకున్న ప్రేమాభిమానాలు నాకు కొండంత అండగా నిలిచాయి. మీ ఆశయాలే సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో నన్ను చేయిపట్టి నడిపిస్తున్నాయి. వర్ధంతి సందర్భంగా మీకు ఘనంగా నా నివాళులు నాన్నా" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వివేకానంద్‌కు సంపూర్ణ మద్దతు

-షాపూర్‌నగర్‌లోని బడే మజీద్ కమిటీ తీర్మానం

దుండిగల్, సెప్టెంబర్ 2 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసన సభ్యులు కేపీ.వివేకానంద్‌కు ప్రజలనుంచి రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. సీఎం కేసీఆర్ మరోసారి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయగా ప్రజల నుంచి ఆనూహ్య మద్దతు లభిస్తున్నది. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానాలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజ

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2: బీఆర్ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతోంది. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు వచ్చి గులాబీ కండువాలు కప్పుకుంటున్నారు. ఈ క్రమంలోనే పాలకుర్తి మండలం, తొర్రూరు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నేతలు యాదవ సంఘం అధ్యక్షులు భిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు పసులది ఎల్లయ్య, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు సంగం భాస్కర్, కాంగ్రెస్ మాజీఎంపీటీసీ చిలువేరు పెంటయ్య సహా సుమారు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, కొండాపురం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలకుర్తిలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి సమక్షంలో ఖీూ పార్టీలో శనివారం చేరారు. వాళ్లందరికీ మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మరోవైపు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలానికి చెందిన 50 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

మెదక్ జిల్లా బూరుగుపల్లి బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు వడ్ల రమేశ్ సహా 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి నేతృత్వంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త.. మరో విడత డీఏ పెంపు

హైదరాబాద్, సెప్టెంబర్ 2:ఆర్టీసీ కార్మికులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. తమ ఉద్యోగులకు మరో విడత కరవు భత్యం (డీఏ) ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఏడాది జనవరి నుంచి పెండింగ్‌లో ఉన్న 5 శాతం డీఏను మంజూరు చేయాలని నిర్ణయించినట్లు టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. సెప్టెంబర్ నెల వేతనంతో కలిపి ఈ డీఏను ఆర్టీసీ చెల్లించనుంది.

క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇప్పటివరకు 8 డీఏలను మంజూరు చేసినట్లు టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని.. పెండింగ్ బకాయిలను త్వరలోనే ఇవ్వడానికి యాజమాన్యం ప్రయత్నం చేస్తోందని చెప్పారు.

నవ సమాజానికి ఆదర్శనీయుడు బోవేరా : మంత్రి కొప్పుల

హైదరాబాద్, సెప్టెంబర్ 2:స్వతంత్ర సమరయోధుడిగా, ప్రజాస్వామిక ప్రజాప్రతినిధిగా నవసమాజానికి ఆదర్శప్రాయుడు తోటపల్లి గాంధీ.. బోయినపల్లి వెంకట రామారావు అని మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. బోవేరా 103 జయంతి ఉత్సవం సందర్భంగా కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని బోవేరా భవన్‌లో ఆయన తనయుడు బోయినపల్లి హన్మంతరావు, శాసన మండలి సభ్యుడు మధుసూదనాచారి, ప్రముఖ పాత్రికేయుడు దేవులపల్లి అమర్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు టంకశాల అశోక్, శాతవాహన వైస్ చాన్సెలర్ మల్లేశ్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బోవేరా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయోధుడిగా.. ఆ తర్వాత ప్రజాప్రతినిధిగా ప్రజల మన్ననలు పొందిన మహనీయుడని కొనియాడారు. తన జీవన ప్రయాణంలో నిత్యం ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి పాటుపడిన మానవతావాది, కుల వ్యవస్థను బహిష్కరించిన గొప్ప వ్యక్తి అన్నారు. కరీంనగర్ గాంధీగా, బోవేరా అని ప్రజలు ప్రేమతో పిలుచుకునే బోయినపల్లి వెంకటరామారావు ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రగతిశీల ప్రజా వాగ్గేయకారిణి విమలక్కకు బోవేరా కవితా పురస్కారాన్ని.. అందించి సన్మానించారు.

పేదలు ఆత్మగౌరవంతో బ్రతకాలనే డబుల్ బెడ్రూం ఇండ్లు : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, సెప్టెంబర్ 2: పేదలు గొప్పగా, ఆత్మగౌరవంతో బ్రతకాలనే సీఎం కేసీఆర్ లక్ష్యం మేరకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి అర్హులకు ఉచితంగా అందజేస్తుందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. శనివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బహదూర్‌పల్లిలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు వివేక్, మాధవరం కృష్ణారావులతో కలిసి ప్రారంభించారు.

ముందుగా కాలనీలో మంత్రి మొక్కలను నాటారు. బహదూర్‌పల్లిలో రూ. 76.50 కోట్ల వ్యయంతో 900 ఇండ్లు, డీ పోచంపల్లిలో రూ. 140 కోట్ల వ్యయంతో 1620, గాజుల రామారంలో రూ. 11 కోట్ల వ్యయంతో 144 ఇండ్ల సముదాయాలను నిర్మించారు. ర్యాండమైజేషన్ పద్ధతిలో డ్రా నిర్వహించి సనత్ నగర్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన 1700 మంది లబ్ధిదారులకు ఇండ్లను కేటాయిస్తూ మంత్రి పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఇల్లు కట్టి చూడు.. పెండ్లి చేసి చూడు అని మన పెద్దలు ఎప్పుడు చెబుతుంటారని, ఆ రెండు ఎంతో కష్టతరమైనవని అన్నారు. మన ముఖ్యమంత్రి ఒక వైపు ఉచితంగా ఇల్లు నిర్మించి ఇస్తుండగా, మరో వైపు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ క్రింద లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్న గొప్ప మనసున్న మహా రాజు అని పేర్కొన్నారు. ఈ ఇండ్లకు ముఖ్యమంత్రి డిజైన్ చేశారని చెప్పారు. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా పారదర్శకంగా ఆన్ లైన్ డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. లబ్ధిదారులపై ఒక్క పైసా భారం పడకుండా ప్రభుత్వమే అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్రూం రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా పంపిణీ చేస్తుందని చెప్పారు.

గత ప్రభుత్వాలు పేదలకు పలు పథకాల కింద చేపట్టిన ఇండ్ల నిర్మాణాలలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం నామమాత్రమేనని, ఆ ఇండ్లు కూడా ఎంతో ఇరుకుగా ఉండేవని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన ఇల్లు ఎంతో విశాలంగా 2 బెడ్రూంలు, కిచెన్, హాల్, రెండు టాయిలెట్స్ ఉన్నాయని చెప్పారు. దేశంలో ఇంత గొప్ప కార్యక్రమం ఎక్కడా లేదన్నారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలనే సదుద్దేశంతో జీహెచ్ఎంసీ పరిధిలో 109 ప్రాంతాలలో రూ. 10 వేల కోట్ల వ్యయంతో లక్ష ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందులో 73 ప్రాంతాలలో 69,532 ఇండ్ల నిర్మాణం పూర్తయిందని, మరో 36 ప్రాంతాలలో 30,468 ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ ఇండ్లను దశల వారిగా అర్హులైన వారికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కొందరు దుర్మార్గులు ప్రజలను తప్పుదారి పట్టించే, రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని? వారి మాటలు పట్టించుకోవద్దని మంత్రి కోరారు.

మొదటి విడతలో జీహెచ్ఎంసీ పరిధిలోని 8 ప్రాంతాలలో ఈ ఒక్క రోజే ఒక్కో నియోజకవర్గంలో 500 మంది చొప్పున 11, 700 మందికి లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. మొదటి విడతలో రానివారు ఆందోళన చెందవద్దని, దశల వారిగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు.

ఎన్నో సంవత్సరాల కోరిక సొంతింటి కల నేడు నెరవేరడంతో లబ్ధిదారులు ఎంతో ఆనందించారు. ఇండ్ల కేటాయింపు పత్రాలను అందుకున్న పలువురు మహిళలు వేదికపైనే తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కేసీఆర్‌కు, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హౌసింగ్ సీఈ సురేష్, ఈఈ వెంకటదాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో రూ.4200కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న అసోం రైఫిల్స్..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:ఇండో-మయన్మార్ సరిహద్దుల్లో డ్రగ్స్ స్మగ్లింగ్ భారీగా జరుగుతున్నది. గత నాలుగేళ్లలో దాదాపు రూ.2400కోట్ల విలువైన మాదకద్రవ్యాలను అసోం రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నది. జాతీయ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్ పీసీ నాయర్ మాట్లాడుతూ.. సరిహద్దులతో కాపాడడంతో పాటు డగ్స్, అక్రమ ఆయుధాల రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నాలుగేళ్లలో రూ.4267 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. 2020లో రూ.875కోట్ల విలువైన అక్రమ రవాణా చేస్తున్న డ్రగ్స్‌ను పట్టుకున్నామన్నారు.

2021లో రూ.1402కోట్లు, 2022లో రూ.855కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మయన్మార్‌లో యుద్ధం నేపథ్యంలో రెండు సంవత్సరాల్లో తగ్గుదల నమోదైందని పేర్కొంది. ఈ ఏడాది ఇప్పటివరకు రూ.1135 కోట్ల విలువైన అక్రమ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అసోం రైఫిల్స్ డైరెక్టర్ పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ఆధునిక ఆయుధాలను కొనుగోలు చేశామని ఇందులో థర్మల్ ఇమేజర్లు, నైట్ విజన్ పరికరాలు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, తేలికపాటి బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్లు, డ్రోన్లు, యాంటీ వ్హైన్ వెహికల్స్ పలు అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేసినట్లు పేర్కొంది.

54 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు.. రాష్ట్ర విద్యాశాఖ జీవో జారీ

హైదరాబాద్, సెప్టెంబర్ 2: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేసే రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం ఈ ఏడాది 54 మంది టీచర్లను ఎంపిక చేశారు. 2023- 24 విద్యాసంవత్సరానికి గాను 54మంది టీచర్లను ఎంపికచేస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శనివారం జీవోను జారీచేశారు. ప్రభుత్వ పాఠశాలు, గురుకులాలు, డైట్‌కాలేజీల్లో పనిచేస్తూనే, ఉత్తమ సేవలందించినందుకుగాను వీరిని అవార్డులు వరించాయి.

హెడ్ మాస్టర్ కేటగిరిలో 10 మంది, స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో 20 మంది, ఎస్జీటీ/ టీజీటీ/ పీజీటీ కేటగిరిలో 11 మంది, డైట్ లెక్చరర్ కేటగిరిలో ఒకరు, స్పెషల్ కేటగిరిలో 12 మంది టీచర్లు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని గురుపూజోత్సవం సందర్భంగా ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే కార్యక్రమంలో సన్మానిస్తారు. అలాగే అవార్డు కింద రూ. 10వేల నగదుతో పాటు సర్టిఫికేట్, మెడల్ అందజేస్తారు.

ప్రతి ఇంటికీ మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 2:ఎల్బీ నగర్ నియోజకవర్గం పరిధిలోని శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఇంటికీ మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో దాదాపు రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వేర్వేరుగా శంకుస్థాపనలు చేశారు.

హుడాసాయినగర్‌లో సీసీ రోడ్డు, స్ట్రామ్ వాటర్ డ్రెన్స్, కమలానగర్‌లో ఎస్‌డబ్ల్యు డ్రెయిన్, శారదానగర్ కమ్యూనిటీ హాల్ నందు కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి, సీసీ రోడ్లు, నారాయణ జూనియర్ కళాశాల నుంచి బీసీ హాస్టల్ వరకు, మైనార్టీస్ సంక్షేమ కళాశాల వరకు, నరసింహారావు నగర్‌లోని జ్ఞాన సరస్వతి పాఠశాల వరకు, మైత్రీ అనుబంధ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అలాగే ఇంజాపూర్ రోడ్డు నుంచి సీతారాంపురం కాలనీ వరకు, సిటీ మోడల్ స్కూల్ నుంచి అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ వరకు, పద్మాలయ కాలనీ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశామని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి రంగంలో ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పద్మాలయ కాలనీ అధ్యక్షుడు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ టు హైదరాబాద్ వయా ఉత్తరప్రదేశ్.. ఫయాజ్‌ను పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 2:తన కొడుకును చుడ్డామని పాకిస్తాన్ నుంచి అడ్డదారిలో ఇండియాలోకి చొరబడ్డాడు. హైదరాబాద్‌లో భార్య, అత్తమామలతో కలిసి ఉన్నాడు. అతడి వివరాలు బయటకు రాకుండా ఏడాది కాలంగా ఇంట్లోనే ఉన్నాడు. సమాచారం సేకరించిన బహదూర్‌పురా పోలీసులు పాకిస్తాన్ వాసి ఫయాజ్‌ను అరెస్టు చేశారు. భారత్‌లో ఉన్న అత్తామామల ప్రోత్సాహంతోనే అడ్డదారుల్లో ఇండియాకు వచ్చినట్లు పోలీసుల విచారణలో తెలిపాడు. సౌత్‌జోన్ డీసీపీ సాయి చైతన్య శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

పాకిస్తాన్‌కు చెందిన ఫయాజ్ 2018లో షార్జాలోని సైఫ్‌జోన్ అనే సంస్థలో టైలర్‌గా పనిచేశాడు. అదే సమయంలో హైదరాబాద్ అసద్ బాబానగర్‌కు చెందిన నేహా ఫాతిమా షార్జాలో ఉంటూ టైలర్‌గా పనిచేసింది. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి, ప్రేమగా మారింది. కొన్నాళ్లు సహజీవనం చేశారు. ఆమె గర్భవతి అని తేలడంతో 2020లో ఫాతిమా, ఫయాజ్ మహ్మద్ పెండ్లి చేసుకున్నారు. అదే ఏడాది నగరానికి వచ్చిన ఫాతిమా.. అసద్‌బాబానగర్‌లోని తన ఇంటిలో మగబిడ్డ (ఫైజాన్)కు జన్మనిచ్చింది. ఆ తర్వాత కొడుకును తన సవిత తల్లి వద్ద వదిలేసి.. తిరిగి షార్జాకు వెళ్లిపోయింది. అక్కడ ఫయాజ్, ఫాతిమా కలిసి ఉన్నారు.

అత్తామామల ప్రోత్సాహం..

గత ఏడాది ఆగస్టులో ఫాతిమా తిరిగి హైదరాబాద్‌కు రాగా, ఫయాజ్ పాకిస్తాన్‌కు వెళ్లిపోయాడు. ప్రస్తుతం వీరి కుమారుడు ఫైజన్‌కు మూడేండ్లు. కొడుకును చూడాలని ఉందంటూ.. ఫయాజ్ గత ఏడాది ఫాతిమా తల్లిదండ్రులతో చెప్పాడు. కొడుకును చూడటమే కాదు.. ఇక్కడే ఉండేందుకు ఏర్పాట్లు చేస్తామంటూ ఫయాజ్‌ను హైదరాబాద్‌కు రావాలని కోరారు.

కఠ్మాండులో బస..

గతేడాది అక్టోబర్‌లో టూరిస్ట్ వీసాపై నేపాల్ రాజధాని కఠ్మాండుకు ఫయాజ్ చేరుకున్నాడు. అప్పటికే కఠ్మాండుకు ఫాతిమా, ఆమె తల్లిదండ్రులు కొడుకును తీసుకొని వెళ్లి.. అక్కడ ఓ హోటల్‌లో బస చేశారు. 2022, నవంబర్ 12న అందరు కలుసుకున్నారు. వీరంతా ఉత్తర్‌ప్రదేశ్‌లో మహారాజ్‌గంజ్ జిల్లా సౌనౌలి సరిహద్దు చెక్‌పోస్టు దాటారు. ఫయాజ్ చెక్‌పోస్టులో దొరకకుండా జాగ్రత్తలు తీసుకొని, అక్రమంగా అతడిని భారత్‌లోకి తీసుకొచ్చారు. రోడ్డు మార్గంలో హైదరాబాద్‌లోని ఇంటికి చేరుకున్నారు. కొంత కాలం అత్తామామలతో కలిసి ఉన్న ఫయాజ్ ఆ తర్వాత.. ఎన్ఎంగూడలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కాపురం పెట్టాడు. ఫయాజ్ పాకిస్తాన్ నుంచి వచ్చే సమయంలో రూ. 5 లక్షల వరకు తీసుకొచ్చాడు. ఆ డబ్బును ఖర్చు చేస్తూ కుటుంబమంతా హాయిగా గడుపుతోంది. ఫయాజ్‌కు ఆధార్ కార్డు ఇప్పిస్తే.. ఇక్కడే ఉండి ఏదో ఓ పని చేసుకుంటాడని భావించిన అత్తామామలు అందుకు ప్లాన్ చేశారు. తన పేరు మహ్మద్ గౌస్ అంటూ మాదాపూర్‌లోని ఓ ఈ సేవ కేంద్రంలో గత మార్చి నెలలో ఆధార్ కార్డు కోసం ఫయాజ్ దరఖాస్తు చేసుకున్నాడు.

ఉద్యోగం వేటలో బయటకొస్తే..

ఈ క్రమంలోనే అతడు పాకిస్తాన్ నుంచి తెచ్చుకున్న డబ్బు అయిపోయింది. ఖర్చుల కోసం డబ్బు అవసరమై.. ఉద్యోగం వేటలో ఇంటి నుంచి బయటకు వచ్చాడు. కొత్త వ్యక్తి ఎవరని ఆరా తీయగా.. విషయం తెలుసుకున్న బంధువులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో బహదూర్‌పురా ఇన్‌స్పెక్టర్ డి.అనిల్‌కుమార్, డీఐ ఎన్. శ్రీశైలం బృందం ఫయాజ్‌ను పట్టుకున్నారు. దేశంలోకి అక్రమంగా చొరబాటు చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఫయాజ్ సరిహద్దులు ఎలా దాటాడు.. అతడికి చెక్‌పోస్టులో ఎవరైనా సహకరించారా.. వారి పాత్రపై కూడా నగర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంబంధిత శాఖలకు లేఖలు రాస్తామని డీసీపీ తెలిపారు. ఇదిలాఉండగా.. ఫయాజ్ అత్తా మామలపై కూడా కేసు నమోదు చేశారు. వారు పరారీలో ఉన్నట్లు డీసీపీ తెలిపారు.

ప్రపంచ దేశాలు మనవైపే చూస్తున్నాయ్

-కజకిస్తాన్ అంబాసిడర్ డా. టీవీ నాగేంద్రప్రసాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 2: ఉద్యాన పంటల సాగుకు మన నేలలు, వాతావరణ పరిస్థితులు ఎంతో అనుకూలంగా ఉన్నాయని, ఇక్కడ పండించిన పంటలు మంచి పోషకాలు, చాలా రుచికరంగా ఉండటంవల్ల ఇతర దేశాల ప్రజలు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారని ది రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ అంబాసిడర్, డెసిగ్నెంట్ ఆఫ్ ఇండియా -2, ముఖ్య అతిథి డాక్టర్ టీవీ నాగేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉద్యాన కళాశాలలో ఉపకులపతి డా.నీరజా ప్రభాకర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విఫణిలో ఉద్యాన వ్యవసాయ పోకడలపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. దేశ అభివృద్ధిలో ఉద్యాన రంగం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు ఇష్టపడి సివిల్స్ రాయాలనుకుంటే తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఉద్యాన వ్యవసాయ చదువులో కూడా ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంభించాలని, రైతులకు అవసరమైన ప్రయోగశాలలతో పాటు, ఆర్టిఫిషియల్ ఇంటలీజెంట్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. నీరజా ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన జ్ఞానాన్ని అందించే విధంగా, ఉద్యాన రైతులకు ఆర్థిక ప్రగతికి దోహదపడే విధంగా, అకడమిక్ కర్యూలం విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఉద్యాన రంగంలో అపారమైన అవకాశాలున్నాయని, వాటి అవసరానికి అనుగుణంగా స్టార్టప్‌లు ఏర్పర్చుకోవడానికి ముందుకు రావాలన్నారు. సొంత స్టార్టప్‌ల ఏర్పాటు కోసం అన్ని విధాలుగా విద్యార్థులకు విశ్వవిద్యాలయం అండగా ఉంటుందన్నారు. గతంలో ఇతర ప్రాంతాల నుంచి మనం దిగుమతి చేసుకునే వారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అంతకు ముందు కజకిస్తాన్ అంబాసిడర్, మన పూర్వపు విద్యార్థి డా. టీవీ నాగేంద్రప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీజీ డీన్ డా. రాజశేఖర్, కళాశాల అసోసియేట్ డీన్ డా. చినా నాయక్, ఓఎస్‌ఏ డా. సాయికృష్ణ నిఖిల్, డా. కళాదర్ బాబు , ఇతర బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంచుకోవాలి

-కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో బీబీఏ, ఎంబీఏ బ్యాచ్‌ల ఓరియెంటేషన్‌పై సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 2: విద్యా నైపుణ్యం, విద్యార్థుల అభివృద్ధికి కేఎల్ యూనివర్సిటీ నిబద్ధతతో ముందుకు సాగుతున్నదని కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, డాక్టర్ జి.పార్థసారథి వర్మ తెలిపారు. కొండాపూర్‌లోని కేఎల్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఓరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్, హెడ్ ఆఫ్ ఇండియన్ ఆపరేషన్స్ ఎట్ సేల్స్ ఫోర్స్ హెడ్ రాజు ఆర్ఎల్ కలిదిండి హాజరయ్యారు. కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, డాక్టర్ జి.పార్థసారథి వర్మ, కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ఇన్‌చార్జి, డాక్టర్ అనుపమ, కేఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్ ప్రిన్సిపాల్, డాక్టర్ రామకృష్ణతో పాటు కేఎల్ యూనివర్సిటీ అధ్యాపక బృందంతో కలిసి ఆయన జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్పులకు అనుగుణంగా ఉండడానికి అభ్యాసం, నవీకరణల అవసరాన్ని గూర్చి తెలియజెప్పారు. ప్రపంచీకరణ ఆర్థిక వ్యవస్థలో అనుకూలత, ఆవిష్కరణలపై కీలక పాత్రపై వివరించారు.

కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో వరల్డ్ న్యూట్రిషన్ దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో వేడుకగా నిర్వహించినటువంటి వరల్డ్ న్యూట్రిషన్ దినోత్సవం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వెజిటేబుల్స్ లో పండ్లలో ఉండే పోషకాల గురించి వెజిటేబుల్స్ పండ్లలో ఉండే ప్రయోజనాలు వాటిని తీసుకోవడం ద్వారా ఏ పోషకాలు లభిస్తాయో ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగావిద్యార్థులు వివిధ రకాల వెజిటేబుల్స్, ఫ్రూట్స్ విద్యార్థులు ప్రదర్శించి ఉపయోగాలు పోషక విలువలు గురించివిద్యార్థులు వివరించారు చక్కటి ఆరోగ్యానికి ఫ్రూట్స్ వెజిటబుల్స్తోహదపడతాయని కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ అన్నారు ప్రతి ఒక్కరూ పౌష్టికి ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని , ఈ రో గాన భారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడప వచ్చిని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్స్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

మాజీ మార్కెట్ కమిటీ సుధాకర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వేములవాడ దేవస్థానం బోర్డు మాజీ మెంబర్ శ్రీ అయిల్నేని సుధాకర్ రావు నిన్న మృతి చెందారు. శనివారం వేములవాడ ఎమ్మెల్యే రమేష్, సుధాకర్ రావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా వున్నప్పుడు రైతులకు వారు చేసిన సేవలను కొనియాడారు. వారి వెంట పలువురు బి ఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సొంత ఇంటి కల నిజం చేయబోతున్న సీ.ఎం. ముఖ్యమంత్రి గృహలక్ష్మి పథకం!

-3,000 కుటుంబాలకు గృహలక్ష్మి పథకం కింద రు. 3 లక్షల కేటాయింపు!

-అధికారులు వెంటనే ఇండ్ల మంజూరీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు

-ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ వేములవాడలోనీ సంగీత నిలయంలో శనివారం నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎం.పీ.డీ.వో లతో గృహ లక్ష్మి పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ రమేష్ ఇండ్ల నిర్మాణాలకు అన్ని గ్రామాల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇల్లు లేని ప్రతి పేదవాడి సొంత ఇంటి కల తీర్చడమే సీ.ఎం.కేసీఆర్ గారి ముఖ్య ఉద్దేశమని అన్నారు. గృహ లక్ష్మి పథకం ద్వారా సొంత ఇంటి కల నిజం చేయబోతున్న సీ.ఎం గారికి మనందరి తరుపున ధన్యవాదాలన్నారు. నియోజకవర్గంలో నిరుపేద లు, కిరాయి ఇండ్లలలో ఉండే పేదలు, అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్ ద్వారా అందరికీ పారదర్శకంగా ఎంపిక చేసి అందిద్దామని అన్నారు. ఇండ్ల మంజూరీ ప్రక్రియ ఈ నెల మొదటివారంలో కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మేడిపల్లి ఎంపీడీవో వెంకటేష్, కథల పూర్ ఎంపీడీవో జనార్దన్, రుద్రంగి ఎంపీడీవో శంకర్, చందుర్తి ఎంపిడిఓ రవీందర్, వేములవాడ రూరల్ ఎంపీడీవో రామ్ రెడ్డి, వేములవాడ అర్బన్ ఎం.పీ.డీ.వో శ్రీధర్, కొణారావు పేట ఎం.పీ.డీ.వో రామకృష్ణ పాల్గొన్నారు.

ఈనెల 10న జియాగూడ అదిజాంబవ సంక్షేమ సంఘం ఎన్నికలు

హైదరాబాద్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జియాగూడ ఇందిరానగర్ లోని ఆదిజాంబవ సంక్షేమ సంఘంనకు ఈనెల 10వ తేదీన సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక ఎన్నికల కమిషన్ ను నియమించారు. ఆదిజాంబవ సంక్షేమ సంఘం ఎన్నికల కమిషన్ ప్రతినిధులుగా ఎమ్ రఘునాథ్, ఎమ్. బాలకృష్ణ, ఎమ్ కిషన్, జి.చెన్నయ్య, ఎస్.అనిల్కుమార్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదిజాంబవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఎన్నికలు నిర్వహిస్తామని, ఇందుకోసం ఈనెల 3వ తేదీ నుంచి ఈనెల 4వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఈనెల 5వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ప్రచారం జరుపుకోవచ్చునని తెలిపారు. ఇక ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటల నుంచి ప్రధాన ఘట్టమైన పోలింగ్ కొనసాగుతుందని, సాయంత్రం 4గంటల వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. అదే రోజు రాత్రి 7గంటలకు ఓట్ల లెక్కింపు పూర్తిచేసి ఫలితాలను వెల్లడిస్తామని వారు పేర్కొన్నారు.

న్యాయవ్యవస్థలో అవినీతిపై వ్యాఖ్యలు

-రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోట్ కు ఆ రాష్ట్ర హైకోర్టు నోటీసులు

జైపూర్ సెప్టెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: న్యాయవ్యవస్థలో అవినీతిపై వ్యాఖ్యలు చేసిన రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోట్ కు ఆ రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆయనపై క్రిమినల్ ధిక్కార చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై మూడు వారాల్లో స్పందించాలని కోరింది.

బుధవారం జైపూర్లో మీడియాతో మాట్లాడిన సీఎం అశోక్ గెహ్లోట్, ప్రస్తుతం న్యాయవ్యవస్థలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. కొందరు న్యాయవాదులు తీర్పును స్వయంగా రాస్తున్నారని, అదే తీర్పును న్యాయమూర్తులు వెలువరిస్తున్నట్టు తాను విన్నానని అన్నారు.

అయితే న్యాయవ్యవస్థపై తనకు గౌరవం, నమ్మకం ఉందని అనంతరం స్పష్టం చేశారు.కాగా, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోట్ చేసిన ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర న్యాయవాదులు గురువారం నిరసన వ్యక్తం చేశారు.

జోధ్పూర్లో ఒక రోజు విధులు బహిష్కరించారు. ఈ నేపథ్యంలో న్యాయవాది శివచరణ్ గుప్తా హైకోర్టును ఆశ్రయించారు. గెహ్లోట్కు వ్యతిరేకంగా పిల్ దాఖలు చేశారు.మరోవైపు రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తులు ఎంఎం శ్రీవాస్తవ, అశుతోష్ కుమార్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ శనివారం ఈ పిల్పై విచారణ జరిపింది. మూడు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని సీఎం అశోక్ గెహ్లోట్కు నోటీసు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను అక్టోబర్ 3కు వాయిదా వేసింది.

రూ.15 లక్షల విలువైన గంజాయి సీజ్ - ఇద్దరు అరెస్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 2:గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని ఎల్బీనగర్ ఎస్వోటి, పోచంపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.15 లక్షల విలువ చేసే 70 కిలోల గంజాయిని సీజ్ చేశారు. రాచకొండ కమిషనర్ డీఎస్. చౌహాన్, ఎస్వోటి డీసీపీ మురళీధర్ తో కలిసి ఎల్బీనగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు తెలిపారు.

పక్కాగా అందిన సమాచారం మేరకు శనివారం తెల్లవారుఝామున జూలూరు క్రాస్ రోడ్డు వద్ద మాటు వేసిన ఎల్బీనగర్ ఎస్వోటి అధికారులు, పోచంపల్లి పోలీసులు ముంబై నివాసి దేవ్ రాజ్ పవార్, పూణే నివాసి సచిన్ సుభాష్ షిండేలను అరెస్ట్ చేసి వారి నుంచి 70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దాంతో పాటు రెండు సెల్ ఫోన్లు సీజ్ చేశారు. విచారణలో వైజాగ్ లోనిఅరకు ప్రాంతం నుంచి కిలో 8 వేల రూపాయలకు కొన్నట్టు తెలిసింది.

ఫిల్టర్ బెడ్ లో గ్యాస్ లీక్- ఇద్దరు వైర్ మెన్లకు తీవ్ర అస్వస్థత

కరీంనగర్, సెప్టెంబర్ 2: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫిల్టర్ బెడ్ లో గ్యాస్ లీకై ఇద్దరు అగ్ని అగ్నిమాపక సిబ్బంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నీటి శుద్ధీకరణ కోసం గ్యాస్ వినియోగిస్తారు. గ్యాస్ వాల్ లీకై హైడ్రోక్లోరిన్ గ్యాస్ బయటికి రావడంతో స్థానిక మున్సిపల్ శాఖ సిబ్బంది అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.

హుటాహుటిన ఫిల్టర్ బట్టి ఫిల్టర్ బెడ్ వెళ్ళిన క్రమంలో అప్పటికే గ్యాస్ లీక్ అవడంతో శశి, సందీప్ వైర్ మెన్ లు ఇద్దరు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వైద్య సేవల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా భేష్!

-పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 1.43 కోట్లు మంజూరీ!

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శనివారం ఎమ్మెల్యే రమేష్ బాబు అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీసమావేశంనిర్వహించారు.ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వైద్య సిబ్బందినీ అడిగి తెలుసుకునీ గొప్ప సేవలు అందిస్తున్న మీ అందరికీ ధన్యవాదాలు అన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కార్పొరేట్ ఆసుపత్రులకు కాలంచెల్లిందనీ అన్నారు. వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఏరియా ఆసుపత్రి సంజీవనిలా మారిందని అన్నారు.లనిత్యం వందల్ది మందికి ఓపి సేవలు అందుతున్నాయని, పదుల సంఖ్యలో డెలివరీలు అవుతున్నాయనీ తెలిపారు.

సాధారణ జ్వరాల తో పాటు, కంటి, మోకాలు శస్త్ర చికిత్సలు చేస్తూ వైద్య సిబ్బంది అండగా ఉన్నారని అన్నారు.రాష్ట్ర స్థాయిలో వేములవాడ ఏరియా ఆసుపత్రికి మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. వేములవాడ అంటే రాజన్న ఆలయం తో పాటు ఏరియా ఆసుపత్రి అని చెప్పుకునేంత గొప్పగా ఇక్కడ వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారనీ ఎమ్మెల్యే వైద్య సిబ్బందిని ప్రశంసించారు. ఈ ఆసుపత్రి ఎన్నో అవార్డులు సాధించిందని, అవార్డుల పోటీలో ఎప్పుడు ముందు వుంటుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేసి, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే రమేష్ బాబు తెలిపారు.

మోకాలి ఆపరేషన్ చేసుకున్న వారి వద్దకు వెళ్ళి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబెర్లుజెడ్.పి.టి.సీలు మ్యాకల రవి, నాగం భూమయ్య, ఎం.పి.పిలు గంగం స్వరూప, బూర వజ్రమ్మ, కౌన్సిలర్లు నీలం కల్యాణి, ఆసుపత్రి సూపరెండేంట్ మహేష్ రావు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు

వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల గుండె చప్పుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వైయస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ...యూత్ లీడర్ గా అంచలంచలుగా ఎదిగి పిసిసి అధ్యక్షునిగా 2004లో ఒంటి చేత్తో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహనీయుడు వైయస్ఆర్ అన్నారు, రైతుల, పేద ప్రజలు అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు అన్నారు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్న తన ఆశయాన్ని నెరవేర్చుటకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు, 2009 సెప్టెంబర్ 2న ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం వెళ్తూ చనిపోవడం కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజలకు తీరంలోటని ఆయన ఆశయా సాధన కోసం పాటుపడాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహబూబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేస్తామని ధీమా వ్యక్తం చేశారు,

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పిల్లి కనకయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక రమేష్,చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కనకరపు రాకేష్, ఎర్రం ఆగయ్య, బొజ్జభారతి, నీలం గురవయ్య, నాగుల రామ గౌడ్, వస్తాదుల కృష్ణ గౌడ్, నాగుల మహేష్, గంటల ప్రకాష్, ఇందూరి మధు, శ్రీనివాస్, మహేష్, గంగాధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా నిందుతుల అరెస్ట్

-ఉజ్వల ట్రిప్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ కంపెనీ పేరిట మోసాలు

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి): ఉజ్వల ట్రిప్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ పేరుతో కంపెనీ స్థాపించి, ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరి అంతర్ జిల్లా నిందుతులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో వివరాలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు.

ఎస్పీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా రామ్ నగర్ కి చెందిన కర్ణ శ్రీధర్ అనే వ్యక్తి 2000 సంవత్సరములో మంచిర్యాల జిల్లా నందు ఉజ్వల ట్రిప్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ, మ్యూట్యుల్లి ఎయిడెడ్ కో అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ స్థాపించి 6 నెలల తేడాతో బెల్లంపల్లి, లక్షటిపేట, సిరిసిల్ల, వేములవాడ నందు సొసైటిలు మొదలు పెట్టి, సొసైటిలో మొత్తం దాదాపు 1600 మంది వరకు అకౌంట్స్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. సుమారు వాటి విలవ మూడు కోట్ల వరకు ఉంటుందన్నారు.

ఈ కంపెనీ యొక్క వ్యాపార లావాదేవీలు చూసుకొనుటకు శ్రీధర్, పూర్వ విద్యార్థి అయిన పోతరాజుల లక్ష్మణ్ తో కలిసి ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో ఇట్టి సొసైటికి శ్రీధర్ చైర్మన్ గా, లక్ష్మణ్ సీఈఓగా, సొసైటి లో పనిచేయుటకు గాను కొంత మంధి సిబ్బంధిని నియమించుకొని ప్రజలను నమ్మించారన్నారు.

అమాయక ప్రజల దగ్గర నుండి రీకరింగ్ డిపోసిట్స్ ల ద్వారా డబ్బులు వసూలు చేసి, వచ్చిన డబ్బులని శ్రీధర్, లక్ష్మణ్ వారి స్వాలాభం కోసం మంచిర్యాల, నిజామాబాద్ జిలాల్లో రియలేస్టేట్, లిక్కర్,చిట్ ఫండ్స్ బిజినెస్ లలో పెట్టుబడికి ఉపయోగించారని తెలిపారు. అదేవిధంగా ఇద్దరి పెరు మీద జాయింట్ అకౌంట్ లను ఐసీఐసీఐ, బాంక్ ఆఫ్ బరోడా, యూనివర్సల్ కో అపరేటివ్ అర్బన్ బాంక్ లో అకౌంట్ లు తెరచి, వాటి ద్వారా ఈ సొసైటికి సంబందించిన వ్యాపార లావాదేవీలు నిర్వహింస్తున్నారన్నారు.

సిరిసిల్లలో 2001, వేములవాడలో 2022 సంవత్సరంలోసొసైటి ప్రారంబించి, ప్రజల దగ్గర నుండి వివిధ స్కీమ్ లలో దాదాపు 150 మందికి పైగా సభ్యత్వం కల్పించారన్నారు. సొసైటిలో అఅకౌంట్ ఓపెన్ చేయుటకు ఒక్కొక్క ఖాత దారునినుండి 650 రూపాయలు వసూలు చేయడం జరిగిందని, డైలీ సేవింగ్స్ స్కీమ్ నందు పొదుపు చేసిన డబ్బులపై 8.50 శాతం వడ్డీ, గోల్డ్ సేవింగ్ స్కీమ్ పొదుపు చేసిన డబ్బులపై 5 శాతం వడ్డీ, ఫిక్సెడ్ డెపోసిట్ ల పైన 12 శాతం వడ్డీ, మరియు 6 శాతం ఫిక్సెడ్ డెపోసిట్ చేసిన డబ్బు రెట్టింపు అవుతుంది అని కరపత్రలు తయారు చేసి, ప్రజలని మోసం చేశరన్నారు. ఆగస్ట్ 22న వేములవాడకి చెందిన బుస్స శ్రీనివాస్, బాధితులు ఈ సొసైటి లో మోసపోయినమని గ్రహించి, వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితులు శ్రీధర్, లక్ష్మణ్ కరీంనగర్ నుండి సిరిసిల్ల వ్యాపారము నిమిత్తం వస్తుండగా, వేములవాడ టౌన్ పోలీసులు సాయంత్రం వేములవాడ నంది కామన్ వద్ద శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. వారు ఉపయోగించిన కారు టీఎస్197943 టాటా జస్ట్ , కారు డిక్కిలో దాచిపెట్టిన సొసైటికి సంబందిచిన పామ్ ప్లేట్స్, పాస్ బుక్స్ , ఏక్కౌంట్ ఓపెనింగ్, క్లోసింగ్ ఫార్మ్, లావాదేవీలకు సంబందించిన రిజిస్టర్స్, మూడు మొబైల్ ఫోన్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం వారిని విచారించగా నేరం ఒప్పుకోగా, ఇద్దరిని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.

శ్రీధర్, లక్ష్మణ్ ల పైన వేములవాడ టౌన్ పోలీసు స్టేషన్ లో మూడు కేసులు, బెల్లంపల్లి టౌన్ పోలీసు స్టేషన్ ఒక కేసు, మంచిర్యాల టౌన్ పోలీసు స్టేషన్ లలో మొత్తం కేసు మొత్తం 5 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సొసైటి లో మోసపోయిన బాధితులు నిర్భయంగా పిర్యాదు చేయాలని, అనుమతి లేని కోపరేటివ్ సంస్థలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు.

పిడుగుపాటుకు వృద్ధుడు మృతి..

ఆదిలాబాద్, సెప్టెంబర్ 2:మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం భీమారం మండల కేంద్రంలో శనివారం పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి. బండారి. లింగయ్య (70)తండ్రి రాజయ్య భీమారం గ్రామంలో గత పది సంవత్సరాలనుండి భీమారం గ్రామం తెనుగు వాడలో స్థిర నివాసం ఉంటున్నాడు. మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంక్ కి వెళ్లి వస్తుండగా వర్షం పడుతున్న క్రమంలో మృతుని స్వ గృహం కి పది అడుగుల దూరంలో పిడుగు పాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య రంభ, కుమారుడు ఒక కూతురు, కూతురు కి పెళ్లి అయింది. ఈ ఘటనతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.